
# మిసిమి

మాస పత్రిక

జులై 2006



రూ.8/-



చిత్రకారుడు : తోట వైకుంఠం



పూజారి

# మిసిమి

"All that we are is the product of what we have thought"
is "We are what we think." - Dammapada.


సంపుటి 17 | జూలై 2006 | సంచిక 7

వ్యవస్థాపక సంపాదకుడు : డాక్టర్ రవీంద్రనాథ్ ఆలపాటి


## విషయ సూచిక


బీడును ఛేదించి అంకురాన్ని స్తుతించే పాట — మూలం : సచ్చిదానంద్ వాత్స్యాయన్ అజ్ఞేయ్
అనువాదం : డా॥ జె. లక్ష్మిరెడ్డి

మనిషిపై హార్మోన్ల ప్రభావం - చికిత్స — సి.వి. సర్వేశ్వర శర్మ

హిబ్రూలకు జన్మనిచ్చిన తెలుగు తల్లి — సంయుక్త కూనయ్య

కన్నుల వైకుంఠం - వైకుంఠం చిత్రాలు — కాండ్రేగుల నాగేశ్వరరావు

దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ 'భారతీయ తత్త్వశాస్త్రం - ఒక స్థూల పరిశీలన — ముంగర జాషువ



విడిప్రతి రూ. 8/- వార్షిక చందా రూ. 100/- విదేశీయులకు $ 20

ముఖచిత్రం : పోచమ్మ, మైసమ్మ

చిత్రకారుడు : తోట వైకుంఠం


Printed & Published by **Bapanna Alapati,** at Kala Jyothi Process Pvt. Ltd.,
1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad, Hyderabad - 20. Ph. 27645536
E-mail : misimieditor@rediffmail.com

సంపాదకుడు : అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి




**The Glorious morrow (Jan 23, 1949)**

*(From Shankar's Weekly, Souvenir)*



సచ్చిదానంద్
వాత్స్యాయన్ అజ్ఞేయ్
(1911-1987)

# బీడును ఛేదించి అంకురాన్ని స్తుతించే పాట

**1978వ సం॥ జ్ఞానపీఠ్ సాహిత్య పురస్కార స్వీకారోపన్యాసంలోని ముఖ్యాంశాలు**
(హిందీ ఉపన్యాసానికి తెలుగు అనువాదం)



అనువాదం : డా॥ జె. లక్ష్మిరెడ్డి

భారతీయ భాషల రచయిత ఈ రోజు ఎలాంటి క్లిష్టమైన, ప్రతికూలమైన పరిస్థితుల్లో రచనా వ్యాసంగం సాగిస్తున్నాడో, అలాంటి ప్రతికూలమైన పరిస్థితులను ఏ యుగంలో కూడా, ఏ దేశపు రచయితా ఎదుర్కొని ఉండడు. అయినా అతడు అచంచల విశ్వాసంతో తన పని చేసుకుపోతున్నాడంటే అందుకుగాను ఎంత ప్రతిష్ఠ స్వయంగా అతని సంకల్పశక్తికి చెందుతుందో, అంతే ప్రతిష్ఠ భారత దేశపు జన మానసాన్ని మూగపోకుండా కాపాడడమే కాక, దాని ఆత్మాభివ్యక్తి కోసం ఒక కొత్త సంస్కారం పొందిన, తేజోభరితమైన, మాధ్యమాన్ని కూడా చేకూర్చిన గురుజనుల దృష్టికి, అస్మిత మూలాలను గుర్తించడంలో వారి నేర్పుకు కూడా చెందుతుంది.

వారి ఈ ఋణం ఎంత పెద్దదో, దాని వైపు సాధారణంగా మన దృష్టి పోదు. ఏ విధంగా అయితే మన ముఖాల్లో మనం మన పూర్వీకుల పోలికలు కనుక్కోలేమో, అదే విధంగా ఈ ఋణం ఎంత పెద్దదైనా, దాని వైపు మన దృష్టి పోదు. వ్యక్తి గతంగా నేను నా గురు స్థానంలో ఉన్న స్వర్గీయులు మైథిలీ శరణ్ గుప్త గారి స్మృతికి, ఆయన నిమిత్తంతో ఇతరులకు కూడా ప్రణమిల్లుతున్నాను. కాని నేడు భారతీయ భాషల్లో రాస్తున్న ఎంత మంది సమకాలికుల స్మృతుల్లో ఎవరి కారణంగా వారు రాయడం సంభవమయిందో, అలాంటి ఎంతమంది ప్రేరణాస్పదుల ఆకృతి తేలియాడుతూ ఉంది? ఈ రోజు వారే గనక ఉండి ఉంటే, స్వయంగా వారికి లభించని సన్మానాలు ఎవరి నిర్మాణంలో వారి పాత్ర ఉందో, వారిలో కొందరికి అవి లభిస్తున్నందుకు గర్వ పడేవారు.... ఈ రోజు నాకు జరుగుతున్న సన్మానానికి నేను ఎంత అర్హుణ్ణో, కనీసం అంత అర్హత కలిగిన నా సమకాలికులు మరి కొందరు కూడా ఉన్నారు కదా, అనే తీవ్రమైన ఆలోచన నాకు లేకపోలేదు. కేవలం పురస్కార నియమావళి కారణంగానే యాదృచ్ఛికంగా ఈ పురస్కారం నాకు ఇవ్వబడుతూంది. నేను దీన్ని స్వీకరిస్తున్న సమయంలో వారిని కూడా మనసారా అభినందిస్తున్నాను. ఈ పురస్కారం నాదే కాదు, నా అగ్రజులు కూడా కలిసి ఉన్న కుటుంబానిది, అనే భావనతో స్వీకరిస్తున్నాను. ఈ భావనతోనే దీన్ని ఉపయోగించగలగడానికి నాకు మీ అందరి ఆశీర్వాదం కావాలి.

ఈ పురస్కారోత్సవానికి నేను కృతజ్ఞుణ్ణి. కాని దీన్ని గురించి నా మనసులో ఒక సందేహం కూడా ఉంది అని చెప్పకపోతే అది అసత్యమే అవుతుంది. దేశం, ప్రదేశం (ఈ నగరం కూడా ఎందుకు కాదు?) ఇప్పుడున్న పరిస్థితిలో ఇలాంటి ఉత్సవాలు అసందర్భంగా కనిపిస్తాయి అనే విషయం ఉండనే ఉంది. కాని, అది కాక మరో సందేహం కూడా మనసులో రేకెత్తుతూ ఉంది. అనుపార్జిత ధనం

---

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి, ఢిల్లీ యూనివర్శిటీలో హిందీ ఆచార్యులుగా పదవీ విరమణ చేశారు. నివాసం న్యూఢిల్లీ.

వికృతిని జన్మింప చేస్తుంది, అనే దానికి మనం సర్వత్రా నిదర్శనం చూస్తునే ఉన్నాము. దేశ రాజకీయ జీవిత దిశను నిర్ధారించే బలవత్తరమైన శక్తిగా అనుపార్జిత ధనం చేసే లీలలే ఎటు చూసినా కనిపిస్తున్న ఈ రోజుల్లో అయితే అది మరింత కొట్టవచ్చినట్లు కనిపిస్తూంది. అలాంటప్పుడు పురస్కార రూపంలో నాకు లభించిన ధనం అనుపార్జిత ధనమేనా? యాభై సంవత్సరాల నుండి రాస్తున్నాను. మున్ముందు కూడా విశ్రాంతి లభిస్తుందని అనుకోను, కోరుకోను కూడా. అయినా ఇది నా ఉపార్జనా? నా భోగ్యమా? నేను అనుభవించ తగిందేనా? "తేన త్యక్తేన భుంజీథా." (త్యాగం ద్వారా అనుభవించాలి) - ఇది మనిషి మనోభావాలకు కేవలం ఒక రంగు పూయడానికేనా? వ్యావహారిక లక్ష్యం కాదా?

ఈ సందిగ్ధావస్థను నేను మీ నుండి దాచదలచుకోలేదు. అంతకు మించి మిమ్ములను ఇందుకు సాక్షులుగా కూడా ఉంచుకోవాలనుకుంటున్నాను. మీ సానుభూతి ఈ సందిగ్ధావస్థను తొలగించుకోడానికి తగిన బలాన్నిస్తుంది. దాన్నుండి ముక్తి పొందే ఏ మార్గం నాకు అస్పష్టంగా కనిపిస్తోందో, దాన్ని స్పష్టంగా ప్రకాశింపజేస్తుంది. భారతీయ జ్ఞానపీఠ్ ఏర్పరచిన ఈ ఉత్సవం నాకు మరొక ఉపకారం కూడా చేసింది. అది సహృదయుల ఒక సముదాయాన్ని సాక్షాత్కరింప చేసుకొనే అవకాశం నాకిచ్చింది. నా సృజనాత్మక జీవితంలోని ఎక్కువ భాగం నా వెనుకే ఉంది; అయినా పాఠకుని నమ్మిక వల్ల ఒనకూడే బలం ఈ రోజు కూడా నాకు చాలా విలువైందే. చాలా పెద్దది కాకపోయినా, సహృదయులు, వివేకవంతులు అయిన పాఠక సమాజం నాకు లభిస్తూ వచ్చింది. నా గర్వోక్తిగా మీరు భావించకపోతే సమకాలీన హిందీ కవితకు అనుకూలమైన వాతావరణాన్ని, సంస్కారవంతులైన సామాజికులను, తయారు చేయడానికి నేను ఎన్నో సంవత్సరాలుగా చేసిన కృషి విఫలం కానందుకు నాకు సంతోషంగా ఉందని కూడా మీకు చెప్పదలచుకున్నాను. నిస్సందేహంగా వికాసశీలమైన ఏ సాహిత్యమైనా, పాఠకుల ఒక సముదాయాన్ని మాత్రమే తయారుచేసి విశ్రమించదు. కొత్త కొత్త ప్రవృత్తులలో కొత్త కొత్త సామాజికులను దీక్షితులుగా చేయడానికి అది ఎల్లప్పుడూ ఉపక్రమించవలసి ఉంటుంది. అలాంటప్పుడు అంతకు మునుపు శ్రమపడి చేసిన దాన్నంతా తుడిచి వేయవలసి వస్తుంది. కాని, అది వేరే ప్రకరణం. దాన్ని గురించి ఇప్పుడు ప్రస్తావించను.

ఇలాంటి సందర్భాల్లో సాహిత్య రచయిత నుండి సాహిత్యాన్ని గురించి గాని, మొత్తం జీవితాన్ని గురించి గాని ఏదైనా గంభీరమైన పెద్ద మాట, శాశ్వత సందేశం, ఉద్బోధన ఆశించడం జరగుతూ ఉండవచ్చు. చెప్పడానికి నా దగ్గర అలాంటి పెద్దది గాని, లోతైనది గాని ఏ మాట లేదు. యాభై ఏళ్ళ మునుపయితే బహుశా నేను కూడా అలాంటి ఉద్బోధన అవసరమని భావించి ఉండేవాణ్ణి. ఆ అవసరాన్ని తీర్చడానికి నేను కూడా ఎక్కడో దూరం నుండైనా ఏదో ఒక విషయం తెచ్చి ప్రస్తావించే ప్రయత్నం చేసేవాణ్ణి. కాని, సాహిత్యం ఒక అత్యధికమైన ఋజుకర్మ అని ఈ రోజు నేను భావిస్తున్నాను. దాని సహజ సరళతే దాని శక్తి. కర్మలోని ఈ ఋజుత్వం ఒక జీవన పర్యంతం చేసిన సాధన వల్ల గాని లభించదు. సాహిత్యకారుని అన్వేషణ సమస్త మానవజాతి అన్వేషణతో తాదాత్మ్యం పొందినప్పుడే అతనికి ఆ సరళతలోని శక్తి ప్రాప్తిస్తుంది. - అప్పుడే అతడు దాన్ని స్వాయత్తంచేసుకో గలుగుతాడు. మానవుని అన్వేషణ కేవలం ఆత్మరక్షణ, ఆహారం, తోడు, గూడు కోసం జరిగే అన్వేషణ కాదు. ఇవన్నీ మనిషికి, పశువుకు, సమానమే. మానవుడు పశు స్థాయి నుండి ఏ బిందువు నుండి వేరవుతాడో, ఏ బిందువు నుండి మనిషి అని పిలువబడడానికి అతనికి యోగ్యత కలుగుతుందో, ఆ బిందువు నుండి విలువలకు సంబంధించిన ఏదో ఒక అక్షయ స్రోతస్సు కోసం అతని అన్వేషణ సాగుతుంది. ఎవరైనా

అనవచ్చు, ఈ అన్వేషణంతా ఒక విశిష్ట మానవుడు చేసే అన్వేషణ కావచ్చు, సాధారణ ప్రజల ఆలోచనలు ప్రాథమిక సుఖ సౌకర్యాల, అవసరాల వరకే పరిమితమై ఉంటాయి కదా అని. ఇలా మాట్లాడే వారి సంఖ్య పెరుగుతూ పోతూందని, ఇప్పుడు వీస్తున్న సుఖవాదపు కొత్త గాలిలో విలువల గురించిన చర్చనంతా ఆభిజాత్య మనోవిలాసంగా తేల్చి కొట్టిపారేయడం జరగవచ్చని నాకు తెలుసు. కాని, నేను అలా భావించడంలేదు. నా సమస్త జీవనానుభవం ఈ అభిప్రాయాన్ని ఖండిస్తూంది. ఇలాంటి అనుభవం పొందిన వాణ్ణి నేను ఒక్కణ్ణే కాదని కూడా నా నమ్మకం.

ఏ సరళత గురించి నేను చెప్పానో, అది నాకు ప్రాప్తించిందా, అంటే ప్రాప్తించలేదు. దానికి యావజ్జీవన సాధన కావలసి ఉంటుందని కూడా నేను చెప్పానుగదా! దాన్ని నేను కోరదగిందిగా మాత్రమే గుర్తించగలిగాను, అంతే. అన్వేషణ, ప్రయోగం, పరిశోధన, నేను నిరంతరం చేస్తూ వచ్చాను, అనేది మాత్రం వాస్తవం. నా శేష జీవితంలో అది అలాగే కొనసాగాలని కూడా కోరుకుంటూ ఉన్నాను. నేను నిరంతరం ప్రశ్నలు అడుగుతూ ఉండగలిగితే, వాటి సమాధానం పొందాలనే వ్యాకులత సహించగలిగితే, అంతే కాదు, సంభవమైతే ఇతరులను కూడా అందులో చేర్చుకోగలిగితే... నేను రాసిన సాహిత్యం మిమ్ములను విలువల ఆ అజస్ర స్రోతస్సు వైపుకు తీసుకువెళ్ళ గలిగితే, కనీసం చూచాయగానైనా దాని మార్గం కొంత తెలుప గలిగితే, కనీసం దాన్ని గుర్తుకైనా తేగలిగితే, మీ మనసుల్లో దాన్ని గురించి కొంత కుతూహలం రేకెత్తడం వల్ల మీరు స్వయంగా ప్రశ్నలడిగితే, లేదా దారి వెతికితే, నేను నా పని చేస్తున్నాని భావిస్తాను. నేను రాసిన దాంట్లో ఎదైతే, ఎంతైతే మీలో ఈ జిజ్ఞాసను రేకెత్తిస్తుందో లేక ఆ స్రోతస్సుతో సంయుక్త పరుస్తుందో అదే, అంతే ఉపయోగకరమైంది. మిగిలినదంతా త్యజించదగిందే. మీరు మీ దయాగుణం వల్ల దాన్ని కూడా తిరస్కరించక పోవచ్చు. అప్పుడు అది తనంతతానే జీర్ణించి విలీనమై పోతుంది. కాలం చేసే ఆ నిర్ణయం నాకు స్వీకార్యమే. బాధ కలిగించినా కూడా అది స్వీకార్యమే అవుతుంది. ఎందుచేతనంటే దాన్ని నేను న్యాయంగా భావిస్తాను గనుక.

ఏ సరళ కర్మ గురించి నేను మునుపు చెప్పానో, దాన్ని మరో విధంగా కూడా నిర్వచించవచ్చు. దానికి ఒక అత్యంత సరళమైన, తిన్నని లక్ష్యం ఉంది. సాహిత్యం మరొకరి వద్దకు చేరుతుంది, మరొకరి వరకు చేరుస్తుంది. అలా చేరడానికి, 'సాహిత్య' భావన స్థాపించడానికి, తన్ను తాను అతిక్రమించడానికి, పరాయి దాన్ని తనదిగా గుర్తించడానికి, చూపే ఆ ఆరాటం ఒక ప్రాథమిక సాహిత్య విలువే కాదు, ప్రాథమిక మానవీయ విలువ కూడా. అంతేకాదు అది ఒక ప్రాథమిక సామాజిక విలువ కూడా! అది సాహిత్య - సరళ కర్మకు సరళమైన, సూటైన లక్ష్యం. ఈ ధరాతలం పైనే, నరునికి నారాయణుని సాక్షాత్కారం కలుగుతుంది. అక్కడే ఇద్దరూ ఏక రూపులవుతారు.

ఇందులో సంప్రదాయం ఎక్కడుంది? దాని చర్చ తీసుకురావడం తప్పనిసరి ఏమీ కాదు. కాని కొన్ని సందర్భాల్లో నన్ను సంప్రదాయ భంజకుడని, భక్తుడని అనడం కూడా జరిగింది. ఈ రెండు ఆరోపణలు నిరాధారాలు కావు. ఈ విరోధాభాసం గురించి నేను కొంత చెప్పడం అసంగతం కాదు. దాని వల్ల బహుశా సాహిత్య కర్మ గురించి నేను చెప్పిన మాట కొంత వరకు స్పష్టం కావచ్చునేమో! సంప్రదాయం మన కర్మకు లక్ష్యం కాదు, దానికి అనివార్యంగా కావలసిన భూమి. సృజనాత్మక ప్రతిభ ఏ అంకురాన్నైతే మొలకెత్తిస్తుందో, దాని బీజాన్ని అది సంప్రదాయం అనే బీడుభూమి లోనే సమసి పోయేట్టు చేస్తుంది. ఏ విధంగా రైతు భూమిని ఛేదిస్తాడో, అదే విధంగా రచయిత సంప్రదాయాన్ని

ఛేదిస్తాడు. నేను అచేతనావస్థలో కాని, ముగ్ధ భావంతో గాని రాయలేదు. సంప్రదాయాన్ని ఉల్లంఘించినప్పుడు ఆ ప్రభావం రాబోయే తరాలపైన కూడా పడుతుందని నాకు తెలుసు. సృజనలోని ప్రతి పాట బీడును బ్రద్దలు కొట్టే పాట అవుతుంది. కాని అందులో స్థూలమైన మట్టిని స్తుతించడం జరుగదు, దాని ఉత్పాదక శక్తినే స్తుతించడం జరుగుతుంది, అందులో ప్రస్ఫుటించే అంకురాన్నే స్తుతించడం జరుగుతుంది. ఎందుకంటే ప్రాణం అదే కనుక.

చెప్పడానికి ఇంకా ఎన్నో మాటలు చెప్పవచ్చు - బహుశా ఇంత వరకు చెప్పిన మాటలు కూడా అనవసరమేమో. మీ అనుగ్రహానికి శిరసు వంచి ఒక కవిత ద్వారా నా నివేదనను ముగిస్తాను. ఏది ఏమైనా అదేగదా మీకు, నాకు మధ్య ఉన్న సంబంధ బంధం. లేకపోతే ఈ రోజు నేను మీ ముందు నిలిచేందుకు సందర్భం మటుకు ఏముండేది? ప్రయోజనమైనా ఏముండేది?

## జీవిత విశేషాలు, సాహిత్య పరిచయం:

కవి, కథా రచయిత, నవలా రచయిత, వ్యాసకర్త, పాత్రికేయుడు, పుస్తక సంపాదకుడు, అనువాదకుడు, విమర్శకుడు, యాత్రా సాహిత్య రచయిత, ఇలా ఎన్నో రూపాల్లో హిందీ సాహిత్యంలో ఆధునిక ధోరణిని తీర్చిదిద్ది దాదాపు అర్ధశతాబ్ది వరకు ఆ సాహిత్యానికి దిశా నిర్దేశం చేసిన సచ్చిదానంద్ వాత్స్యాయన్ అజ్ఞేయ్ 1911 మార్చి 7న ఉత్తరప్రదేశ్‌లోని కుశీనగర్‌లో పురాతత్త్వ శాఖ వారి త్రవ్వకాల శిబిరంలో జన్మించారు. తండ్రి పండిత్ హీరానంద శాస్త్రి భారత పురాతత్త్వ శాఖలో ప్రాచీన లిపుల నిపుణుడు. భారత పురాతత్త్వ శాఖకు పునాది వేసిన భారతీయ పండితుల్లో ఆయన ఒకరు. ఆయన ఎంతో ఆత్మాభిమానమున్న గొప్ప పండితుడు. కఠోరమైన క్రమశిక్షణపైన నమ్మకం ఉన్నా తన పిల్లలందరికీ తమ తమ ప్రతిభను స్వేచ్ఛగా వికసింపచేసుకునే అవకాశం ఆయన ఇచ్చారు. అజ్ఞేయ్‌కు ఇద్దరు అన్నలు, ఒక అక్క. ఈయన బాల్యం తండ్రి బదిలీలకారణంగా చాలా చోట్ల గడిచింది. కుశీనగర్ తర్వాత లక్నో, శ్రీనగర్, జమ్మూలలో తిరుగుతూ కుటుంబం 1919లో నలంద చేరుకుంది. అక్కడ తండ్రి హిందీ రాయించడం మొదలు పెట్టారు. ఆ తర్వాత 1921లో కుటుంబం దక్షిణాన ఉదకమండలం చేరింది. తండ్రి వడుగు చేయించి 'వాత్స్యాయన్' అనే కులనామం ఇచ్చారు. ఇంటి దగ్గరే సాహిత్యం, చరిత్ర, సైన్సు ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు. 1925లో పంజాబు విశ్వవిద్యాలయం నుండి ప్రైవేటుగా మెట్రిక్ పరీక్ష పాసయ్యారు. ఆ తర్వాత రెండు సంవత్సరాలు మద్రాసు క్రైస్తవ కళాశాలలో, మూడు సంవత్సరాలు లాహోర్‌లోని ఫార్మన్ కాలేజీలో చదివారు. అక్కడే బి.యస్‌సి., ఇంగ్లీషు ఎమ్.ఏ. మొదటి సంవత్సరం పూర్తిచేశారు. ఈ మధ్య కాలంలో భగత్‌సింగ్‌కు చెందిన విప్లవకారుల దళంలో చేరడం వల్ల 1930లో బందీ అయ్యారు. ఆరు సంవత్సరాలు జైలు, పోలీసు కస్టడీ అనుభవించిన తర్వాత 1936లో కొంతకాలం ఆగ్రా నుండి వెలువడే ప్రసిద్ధ పత్రిక 'సైనిక్'లోని సంపాదక మండలిలో ఉన్నారు. తర్వాత మీరట్ రైతు ఉద్యమంలో పని చేశారు. 1937-39 మధ్య కాలంలో 'విశాల భారత్' (కలకత్తా) సంపాదకీయ విభాగంలో పనిచేశారు. కొద్ది రోజులు ఆల్ ఇండియా రేడియోలో ఉన్న తర్వాత 1943లో మిలిటరీ సర్వీసులో చేరి తూర్పు సరిహద్దులో ఉన్నారు. 1946లో సైన్య సేవ నుండి విడుదల పొంది పూర్తిగా సాహిత్య సేవకు అంకితమై పోయారు. మొదటి మీరట్‌ను, తర్వాత అలహాబాదును, చివరకు ఢిల్లీని, తన కేంద్రంగా మార్చుకున్నారు. 1947 నుండి మొదట ద్వైమాసికగా, తర్వాత మాస పత్రికగా నడిచిన 'ప్రతీక్' కు సంపాదకత్వం వహించారు. ఈ

పత్రిక ఆధునిక హిందీ సాహిత్య ధోరణులకు బలమైన వేదికగా నిలిచింది. సాహిత్య ప్రాతికేయకతకు కొత్త చరిత్రను సృష్టించింది. 1952-1955 మధ్య కాలంలో దేశంలోను, 1955 నుండి 1961 వరకు విదేశాలలోను పర్యటించారు. ఈ యాత్రలు కొన్ని అధ్యయనానికి, మరికొన్ని అధ్యయనంతో పాటు అధ్యాపనానికి చేశారు. 1965 నుండి 1968 వరకు 'దినమాన్' రాజకీయ వారపత్రిక సంపాదకులుగా ఉన్నారు. తర్వాత కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, బర్కలేలో భారతీయ సాహిత్యం, సంస్కృతి అధ్యయన కేంద్రానికి నిర్దేశకులుగా ఉన్నారు. 1971లో జోధ్‌పుర్ విశ్వవిద్యాలయ తులనాత్మక అధ్యయన పీఠాన్ని అలంకరించారు. 1972లో జయప్రకాశ్ నారాయణ్ కోరికపై 'Every Man' అనే ఇంగ్లీషు వార పత్రిక సంపాదకత్వ బాధ్యత స్వీకరించారు. కాని 1973లో ఆ పదవి నుండి తొలగిపోయారు. 'ప్రతీక్'ను కొత్త పేరుతో 'నయా ప్రతీక్'గా 1973 నుండి వెలువరిస్తూ తన కాలాన్ని ఎక్కువగా రచనా వ్యాసంగంలో గడపడం మొదలు పెట్టారు. ఈ కాలంలో దేశ, విదేశాల్లో ఎన్నో ఉపన్యాసాలిచ్చారు. ఈ ఉపన్యాసాలు ముఖ్యంగా భారతీయ అస్మిత, భారతీయ చేతన, భాషా సంప్రేషణకు సంబంధించినవి. ఈ కాలంలో చింతన ప్రధానమైన గద్యం ఎక్కువగా రాశారు. 1977లో జర్మనీ యాత్ర నుండి తిరిగి వచ్చి ఢిల్లీ నుండి వెలువడే 'నవభారత్ టైమ్స్' అనే దిన పత్రిక సంపాదకత్వ బాధ్యత వహించారు. 1979లో అక్కడి నుండి విరమించుకున్నారు.

1968లో హిందీ సాహిత్య సమ్మేళన్ 'సాహిత్య వాచస్పతి' బిరుదు, 1971లో విక్రమ్ విశ్వవిద్యాలయం, ఉజ్జైన్ డి. లిట్ గౌరవ బిరుదు, ఇచ్చి ఈయనను గౌరవించాయి. 1979లో 14వ జ్ఞానపీఠ్ పురస్కారం ఈయనను వరించింది.

తీవ్రమైన సంచార వృత్తి కలిగిన వాడైనా ఈయన సంతోష్, కపిలా మలిక్, ఇలా డాల్మియా, వీరు ముగ్గురితో కొద్ది కొద్ది వ్యవధితో దాంపత్య జీవితం గడిపారు. తన ఊహలకు తగిన నివాసం ఏర్పరచుకోవాలనే కోరిక రోజు రోజుకు తీవ్రతరం కాగా, 1987లో చనిపోవడానికి (4 ఏప్రిల్) కొద్ది రోజులు మునుపు తూర్పు ఢిల్లీలోని 'కెవంటర్స్ ఈస్ట్' ప్రాంగణంలో ఒక పెద్ద చెట్టుపైన ఒక చెక్క ఇల్లు కట్టించుకున్నారు. ఏ రోజు ఆ గృహంలో ప్రవేశించే కార్యక్రమం జరగవలసి ఉండిందో, ఆ రోజే గృహ స్థపతి పైలోకాలకు వెళ్ళి పోయాడు.

ఏ రచయిత గొప్పతనమైనా తన యుగ సంవేదనను ఎంతవరకు ప్రభావితం చేశాడు, ఆ యుగపు మౌలిక సమస్యను ఎంత వరకు గుర్తించగలిగాడు, అనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. ఆధునిక జీవన క్రమాన్ని గనక మనం విశ్లేషిస్తే, సమకాలీన సభ్యతా నిర్మాణం ఎక్కువగా యంత్రాన్ని కేంద్రంలో ఉంచుకొని జరుగుతున్నట్లనిపిస్తుంది. యంత్రంలో ఆవృత్తి, ప్రసారాల సామర్థ్యం ఉంది, సంప్రేషణా సామర్థ్యం లేదు. సృజన శక్తి లేదు. సృజన వ్యక్తిత్వం యొక్క వైశిష్ట్యం వల్లనే సంభవమౌతుంది. అందువల్ల యంత్ర సహాయంతో విపుల సంఖ్యలో ప్రజలు పరస్పర సంపర్కంలోకి వస్తున్నారు. కాని, వారిలో పరస్పర సంప్రేషణ ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకోవడం లాంటివి ఎక్కువగా జరగడం లేదు. యంత్రం వల్ల గతి పెరిగింది. కాని బహుశా అది భావనా శక్తి కుంటుపడడానికి దారి తీసిందేమో!

రాజనీతి, యంత్రాలు, సంచార సాధనాలు, ఒకటై రాజ్యమేలుతున్న ఈ యుగంలో మానవీయ అనుభూతి, వ్యక్తిత్వం క్షీణించకుండా మనం వికాసం పొందాలి, అంటే మనిషి, ప్రకృతి, యంత్రం,

ఈ మూడింటి మధ్య తగిన అనుపాతాన్ని వికసింప జేసుకోవాలి. కొత్త సమాజానికి, కొత్త ప్రపంచానికి ఎదురవుతున్న మూల సమస్య ఇదే. దీనికి పరిష్కారం వెదకడంలో సాహిత్యం తోడ్పడాలి.

ఆధునిక సాహిత్యంలో మానవ వ్యక్తిత్వానికి, దాని సృజనశీలతకు సంబంధించిన ఇలాంటి సార్థకమైన చింతన సచ్చిదానంద్ వాత్స్యాయన్ అజ్ఞేయ్ రచనల్లో మనకు కనిపిస్తుంది. ఈయన తన రచనల్లో మనిషి వ్యక్తిత్వంలోని స్వాధీనతా చైతన్యాన్ని, సృజన శీలతను, బాధ్యతా భావనను సూక్ష్మంగా, ప్రభావోత్పాదకంగా చిత్రించారు. ఈయన కవితల్లో, కథల్లో, నవలల్లో, యాత్రా సాహిత్యంలో, విమర్శలో కనిపించే మూల దృష్టి ఇదే.

అజ్ఞేయ్ బాహ్య ప్రభావాలను సృజనాత్మక రీతిలో హృదయంగమయం చేసుకోవడానికి ఎప్పుడూ సందేహించేవారు కాదు. తన కవితా సంపుటి ముందుమాటలో ఇలా అన్నారు. "ఈ సంపుటిలో అనువాదాలు కాక తక్కిన కవితల్లో ప్రాచ్య పాశ్చాత్య ప్రభావాలున్నాయి. రచయితగా వీటన్నింటిని స్వీకరిస్తున్నాను.... మూసిన ఇంట్లోకి వెలుగు తూర్పు నుండో, మడమర నుండో, లేక ఏదైనా మరొక నిశ్చితమైన దిశ నుండి వస్తుంది - కాని ఉన్ముక్తాకాశంలో అది అన్ని వైపుల నుండి వచ్చి చేరుతూ ఉంటుంది. ఇందులోనే దాని ఆకాశతత్వం ఉంది."

ఆజ్ఞేయ్ మానవ వ్యక్తిత్వాన్ని వ్యాఖ్యానించడంలో భాషను వేరు చేయరాని అంశంగా భావించారు. భాష ఆయనకు మాధ్యమం కాదు, అనుభూతి. సృజనాత్మకతకు సంబంధించిన సమస్యతో నిరంతరం పోరాడే రచయిత భాషా సామర్థ్యాన్ని లోతుగా అర్థం చేసుకోవడం చాలా అవసరం అనేది నిర్వివాదాంశం. అజ్ఞేయ్ రాసిన అనేక ప్రసిద్ధ కవితలలో భాష, అనుభూతి, ఈ రెండింటి అద్వైతాన్ని వ్యాఖ్యానించే ప్రయత్నం జరిగింది. కొన్ని కవితల మూల వస్తువు సృజన, భాష వీటి పరస్పర సంబంధాన్ని తెలిపేదే. ఒకచోట ఆయన ఇలా రాశారు: "భాష పట్ల గౌరవ భావం గలిగి ఉండి, మంచి భాషను ఒక స్వతంత్ర సిద్ధిగా భావించేవారిలో నేను ఒకణ్ణి. అలాంటి వారి సంఖ్య రోజు రోజుకు బహుశా తగ్గిపోతూ ఉందనుకుంటాను." ఇక్కడ 'మంచి భాష' అంటే అలంకారాలతో నిండిన భాష అని గాని, తళుకు బెళుకుల భాష అని గాని కాదు. 'మంచి భాష'లోని మంచితనం--భాషను, అనుభూతిని సమంగా స్థాపించడంలో ఉంది. అజ్ఞేయ్ కవితలలో కనిపించే భాష ఆయన నమ్మకాన్ని సమర్థించేట్లుగా ఉంటుంది.

అజ్ఞేయ్ 15 కవితా సంపుటాలు, 3 నవలలు, 7 కథా సంపుటాలు, 1 సంస్మరణాత్మక రచన, 2 యాత్రా వృత్తాంతాలు, 18 విమర్శకు, వ్యాసాలకు సంబంధించిన రచనలు, 3 డైరీ - జర్నల్‌కు సంబంధించిన రచనలు, 1 ఇంగ్లీషు కవితల సంపుటి, 3 హిందీ రచనల ఇంగ్లీషు అనువాదాలతో పాటు కాక అనేక సంపాదిత గ్రంథాలు కూడా వెలువరించారు.

1978వ సంవత్సరానికి జ్ఞానపీఠ్ పురస్కారం పొందిన కవితా సంపుటి 'కిత్నీ నావోఁమేఁ కిత్నీ బార్' (ఎన్ని నావల్లో ఎన్ని సార్లు?) 1962-71 మధ్య కాలంలో భారతీయ భాషల్లో ప్రచురితమైన సృజనాత్మక రచనలలో సర్వశ్రేష్ఠమైనదిగా ఎన్నుకోబడింది.

ఇది తీర్థయాత్రకు సంబంధించిన కావ్యం. పొగమంచుతో కప్పబడి ఉండి కూడా మిణుకు మిణుకుమని ప్రకాశించి, తన ప్రభామండలాన్ని నిర్మించుకుంటూ ఉండే చిన్న జ్యోతి రూపమైన సత్యాన్ని అన్వేషించడానికి కవి నిజంగానే 'ఎన్ని నావల్లో ఎన్ని సార్లు' బయలు దేరాడు? అదే తెలుసుకోవలసిన విషయం.

# మనిషిపై హార్మోన్ల ప్రభావం - చికిత్స

- సి.వి.సర్వేశ్వర శర్మ

డాక్టర్ ప్రేమచంద్ కారు డ్రైవ్ చేసుకుంటూ వెడుతున్నాడు. ఆకుపచ్చని దీపపు కాంతిలో ఒకామె పదిమందిని పోగేసి మాట్లాడుతోంది. కారు మార్గానికి వారు అడ్డంగా నిలుచున్నారని ప్రేమచంద్ హారన్ కొట్టాడు.

కారు వెళ్ళేందుకు మార్గం ఇవ్వడం మానేసి ఆమె దురుసుగా ప్రేమచంద్ కారువద్దకు వెళ్ళింది. కారు తలుపు గట్టిగా కొడుతూ ప్రేమచంద్‌ను తిట్టడం మొదలు పెట్టింది. చివరకు కారు బాయినెట్‌పై గట్టిగా కొట్టి 'బుద్ధిలేదా? అంతగట్టిగా హారన్ కొడుతున్నావు!' అని హడావిడిచేసింది.

డాక్టర్ ప్రేమచంద్ ఒక్కక్షణం నిర్ఘాంతపోయాడు. తరువాత ఆమె మాటలు పట్టించుకోలేదు. పక్కన ఉన్న భార్యతో అన్నాడు 'ఆమె శరీరంలోని హార్మోనుల ప్రభావం ఆమె వికృత ప్రవర్తనకు కారణం' ప్రేమచంద్ భార్య ఆశ్చర్యపోయింది.

అనుదినం ఉదయం వాకింగుకు వెళ్ళే అనసూయ తిరిగి ఇంటికివెళ్ళేటప్పుడు తన బరువు జిమ్‌లోకి వెళ్ళి చూసుకుంటుంది. ప్రతిసారి బరువు చూసుకున్నప్పుడల్లా 'ఇంత శ్రమించి నేను వ్యాయామం, నడక కొనసాగిస్తున్నా ఏమాత్రం బరువు తగ్గడంలేదు. బహుశా నాశరీరంలోని హార్మోనులు నా కోరికకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి' అనుకుంటుంది.

మనిషికి ఎదురయ్యే అనేక కష్టాలకు కారణాలు ప్రధానంగా శరీరంలోని హార్మోనులనే విషయం చాలామందికి తెలియదు. ఏవార్తా పత్రిక తిరగవేసినా 'హార్మోనుల' గురించి తప్పక ఏదో ఒక చోట విశేషాలు కన్పిస్తాయి.

## అమెరికాలో సంఘటన

అమెరికాలో పిల్లలకు చాలా భద్రత ఉంటుంది. ఒక తల్లి బిడ్డను కొట్టింది. పోలీసులు ఆమెపై కేసుపెట్టారు. ఆమె కోర్టులో తప్పు తనది కాదని తనకు బహిష్టు ముందు విడుదలయ్యే హార్మోనులు ఆ పని చేయించాయని వాదించింది.

అమెరికాలో ఒక లాయర్ భార్యకు గర్భిణీ సమయంలో కృత్రిమంగా తయారుచేసిన 'ఈస్ట్రోజన్' వైద్యుడు ఇచ్చాడు. ఆతరువాత ఆమెకు చాలా అరుదుగా వచ్చే ఒక రకం కాన్సర్ వచ్చింది. దానితో భర్త వైద్యునిపై కోర్టులో కేసు వేశాడు. ఫ్లోరసెంట్ దీపాలు మన శరీరంలోని హార్మోనుల పై ప్రభావం చూపుతాయి.

మన శరీరంలో ఉండే రక్తం, కండరాలు, ఎముకలు వంటివి కొన్ని కొన్ని సందర్భాలలో సమస్యలు తెచ్చిపెడుతూ ఉంటాయి. హార్మోనులు మాత్రం మనిషిని తికమక పెట్టి ఆందోళన కల్గిస్తూ ఉంటాయి.

---

సి.వి. సర్వేశ్వర శర్మ, ప్రెసిడెంట్, కోనసీమ సైన్సు పరిషత్, అమలాపురం.

## ఎండోక్రినాలజీ (వినాళగ్రంధి శాస్త్రము)

హార్మోనుల వ్యవహారానికి కారణాలు తెలుసుకోవాలంటే ఎండోక్రినాలజీ తెలుసుకోవాలి. అంటే హార్మోనులను ఉత్పత్తిచేసే గ్రంధుల గురించి అధ్యయనం చేయాలి. ఇప్పుడు వైద్యశాస్త్రంలో ఉల్లాసభరితమైన విభాగం ఇది.

1920 వరకు శాస్త్రవేత్తలకు ఈ వినాళగ్రంధులయిన పిట్యూటరీ, ఎడ్రినల్ వంటి వాటిగురించి ఏమీ తెలియదనే చెప్పుకోవాలి. ఈరోజున దాదాపు వంద హార్మోనులను గుర్తించారు.

వైద్యశాస్త్రంలో అత్యంత అధునాతన విభాగంగా దీనిని పరిగణిస్తారు. హార్మోనుల గురించి మనలో చాలా తక్కువమందికి తెలుసు. కాని ఈ హార్మోనులు ప్రతి ఒక్కరి జీవితాన్ని ఎంతో శక్తివంతంగా ప్రభావితం చేస్తున్నాయి.

అసలు హార్మోనులు అంటే ఏమిటి? అవి ఎలా పనిచేస్తాయి? అవి లేకపోతే ఏమి అవుతుంది? హార్మోను అనే పదాన్ని గ్రీకు పదం హార్మోనుండి తీసుకున్నారు. హార్మో అంటే 'చురుకుదనాన్ని నేను ప్రేరేపిస్తాను' అని అర్థం. నిజానికి హార్మోనులు ఇదే పనిని చేస్తాయి.

గ్రంధి నుండి పుట్టిన ఈ హార్మోను శరీరంలో మరొక ప్రాంతానికి వెళ్ళి చురుకుదనాన్ని ప్రేరేపిస్తుంది. యథార్థానికి గ్రంధ ఉత్పత్తిచేసే రసాయన పదార్థమే హార్మోను. పిట్యూటరీ, థైరాయిడ్, పారాథైరాయిడ్స్, థైమస్, ఎడ్రినల్స్, పాంక్రియాస్, ఓవరీస్, టెస్టీస్ (వృషణాలు)-ఇవన్నీ గ్రంధులే. వీటి మొత్తం బరువు 100 నుండి 180 గ్రాములవరకు ఉంటుంది.

హార్మోనులు చాలా స్వల్పంగా ఉత్పత్తి అవుతాయి. ఒక స్త్రీ ఆమె జీవితకాలంలో మొత్తం 2 చెమ్చాల ఈస్ట్రోజన్ మరియు ప్రోజెస్టోరోన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. మానవ జాతి మనుగడ ఈ హార్మోనుల ఉత్పత్తి వాటి మధ్య సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది.

మగవారుకూడా అంతే పరిమాణంలో మగ సెక్సు హార్మోను 'టెస్టో స్టెరోన్' ఉత్పత్తి చేస్తారు. ఈ హార్మోను వల్లనే మగవారికి గెడ్డం, కంఠస్వరంలో బొంగురుతనం, ఆడవారికన్నా 10శాతం ఎక్కువ ఎత్తుగా పెరగడం, 17శాతం కండరబలం ఎక్కువగా ఉంటుంది.

## ఎవరు ముందు?

పురాతన గ్రంథాలలో సృష్టి మగవానితో మొదలయ్యిందని ఉంది. మగవానికి తోడు అవసరం కాబట్టి స్త్రీ సృష్టింపబడిందని రాసి ఉంది. స్త్రీ ద్వితీయశ్రేణి సెక్సుగా సృష్టింపబడి మగవానికి సహాయం చేయడానికి నిర్దేశించబడిందని పురాతనుల భావం.

ఫ్రాయిడ్ స్త్రీలను అభివర్ణిస్తూ స్త్రీత్వం అనేది అసంపూర్తిగా ఉన్న పురుషత్వం అని కూడా చెప్పాడు. పరిశోధకులు ఈ విషయాలపై విశేష పరిశోధనలు చేశారు. తల్లి గర్భంలో జీవం పోసుకునే పిండం ఎప్పుడూ ఆడరూపంలోనే ఉంటుంది కాని మగరూపంలో ఉండదని తేల్చిచెప్పారు.

తల్లి గర్భంలో పిండం వయసు 5 లేక 6 వారాలు గడిచేసరికి మగ హార్మోనులు తమ ప్రభావం చూపి ఆడపిండంలో స్త్రీ అవయవాలు ఏర్పడకుండా మగ అవయవాలు ఏర్పడేటట్లు చేస్తాయి.

### ప్రొజెస్టోరోన్ స్థాయిలు:

ఈస్ట్రోజన్, ప్రొజెస్టోరోన్ హార్మోనుల స్థాయిలు పెరుగుదల తరుగుదలల కారణంగా స్త్రీలలో రుతుచక్రం ఏర్పడుతుంది. అండం విడుదలకు ముందు ప్రొజెస్టోరోన్ స్థాయి పడిపోతుంది, విడుదల తరువాత దాని స్థాయి పెరుగుతుంది.

ప్రొజెస్టోరోన్‌కు ఆధార అణువు కొలెస్ట్రాల్. విటమిన్ 'ఎ' ఉంటే కొలెస్ట్రాల్ ప్రొజెస్టోరోన్‌గా మార్పుచెందుతుంది. అందుకే కొంతమంది ఆహార నిపుణులు విటమిన్ 'ఎ' సమృద్ధిగా గల ఆహారం తీసుకుంటే శరీరంలో ప్రొజెస్టోరోన్, ఈస్ట్రోజన్‌ల మధ్య సమతుల్యత ఉంటుందని చెపుతున్నారు.

విటమిన్లు తీసుకోవడానికి ఇష్టపడని మహిళలు, తియ్యని బంగాళాదుంపల్లో సహజసిద్ధంగా, ప్రొజెస్టోరోన్ ఉత్పత్తి అయ్యేశక్తి ఉందని గుర్తుంచుకోవాలి. విటమిన్ 'ఇ' కూడా ప్రొజెస్టోరోన్ తయారయ్యేందుకు సహకరిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువగా 'ఈస్ట్రోజన్' ఉత్పత్తి అయితే వక్షోజాలకు సంబంధించిన వ్యాధులు వస్తాయని దీని నివారణకు విటమిన్ 'ఇ' ఎంతో మంచిదని అధ్యయనంలో వెల్లడయ్యిందని వైద్యులు చెబుతున్నారు.

పరుగు లేదా శ్రమతోకూడిన వ్యాయామాలు మహిళల్లో హార్మోనులను సమతుల్యతలో ఉంచుతాయని కొంతమంది వాదన. కాని స్పోర్ట్సు గైనకాలజిస్టులు మాత్రం ఒక మోస్తరు వ్యాయామాలు మహిళలకు మంచిదని, వారి ఆరోగ్యాన్ని కాపాడడంలోగాని, శరీరంలో హార్మోనుల సమతుల్యతను పోషించడంలోగాని ఈ రకం వ్యాయామాలు ఉపకరిస్తాయని సలహాలు ఇస్తున్నారు. పైగా వారి శరీరం బరువు హద్దుల్లోనే ఉంటుంది.

కొంతమంది మహిళలు ఆరోగ్యం భేషుగ్గా ఉంటుందని శృతిమించి పరుగులు పెడుతూ వ్యాయామాలు చేస్తున్నవారు ఉన్నారు. శరీరంలోని కొవ్వు కరుగుతున్నది కాని అండాశయాన్ని ఉత్తేజ పరచే హార్మోనులు ఉత్పత్తి తగ్గిపోవడంతో రుతుక్రమం తీరులో మార్పులు వచ్చి రక్తస్రావం అడ్డదిడ్డంగా జరగడం వారికి కొత్త సమస్యగా ఎదురవుతోంది. మహిళ, మహిళకు రుతుక్రమంపై ప్రభావం ఒక్కొక్కరకంగా ఉంటుంది.

అసలు వ్యాయామం అధికంగా చేస్తున్న విషయం తెలుసుకోవడం ఎలా? వ్యాయామ ఫలితంగా సాధారణంగా వచ్చే పీరియడ్స్ రాకపోగా ఎక్కువ రోజులకు రావడం జరుగుతుంది. దీనిని బట్టి వ్యాయామం జోరు తగ్గించాలని మహిళలు గమనించాలి.

మరొక ప్రమాదం కూడా కొంతమంది మహిళలకు వస్తుంది. రుతుక్రమం నిలచిపోయి మెనోపాజ్ దశకు వచ్చేస్తారు. అయినా భయ పడాల్సిన అవసరం లేదు. వ్యాయామం కొంత తగ్గిస్తే తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొంటాయి. వీలయినంతవరకు ఇటువంటి పరిస్థితికి వెళ్ళకూడదు.

### పనితీరులో లోపాలు

శరీరంలో జరిగే అనేక రసాయన చర్యల్లో హార్మోనుల పాత్ర ఉంటుంది. ఇందులో హార్మోనులు ఏమాత్రం తేడాగా పాత్ర నిర్వహించినా మనిషి ఆరోగ్యం కుంటుపడుతుంది. హార్మోనుల కారణంగా ఎదురయ్యే కొన్ని ఇబ్బందులు తెలుసుకుందాం.

**డయాబెటిస్:** శరీరానికి కావలసిన ఇన్సులీన్‌ను పాంక్రియాసిస్ విడుదల చేయలేదు. ఇన్సులిన్ రక్తంలోని షుగర్ స్థాయిని అదుపుచేస్తూ ఉంటుంది. ఈ అదుపు తప్పేసరికి రక్తంలో షుగర్ స్థాయి పెరుగుతుంది. అదే డయాబెటీస్. (షుగర్ స్థాయి కూడా తగ్గవచ్చు)

**థైరాయిడ్ సక్రమంగా పనిచేయలేక పోవడం:** థైరాయిడ్ విడుదల చేసే హార్మోన్ థైరాక్సిన్ - ఆహారం దహనం కాబడి శక్తిగా మార్పుచెందే విధానాన్ని థైరాక్సిన్ అదుపులో ఉంచుతుంది. తక్కువ థైరాక్సిన్ ఉత్పత్తివల్ల బరువు పెరగడం, శరీరం నీరు పట్టడం, సోమరిగా ఉండడం, జుట్టు ఊడిపోవడం వంటి వికారాలు ఎదురవుతాయి.

ఎక్కువ థైరాక్సిన్ ఉత్పత్తి అయితే మనిషి ఉద్రేకంగా తయారవుతాడు. అవిశ్రాంతిగా ఉంటాడు. గుండె వేగంగా కొట్టుకోవడం, కంటి గుడ్లు బయటకు వచ్చినట్లు కన్పిస్తాయి. బరువు పెరగరు.

**ప్రొలాక్టిన్ క్రమరాహిత్యం :** పిట్యూటరీ గ్రంధి ప్రొలాక్టిన్ హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. మగవారిలో అధికంగా ప్రొలాక్టిన్ ఉత్పత్తి కావడం వల్ల సెక్స్‌కోరికలు తగ్గిపోతాయి. వీర్యకణాల సంఖ్య తగ్గిపోతుంది. స్త్రీల విషయంలో అయితే చనుమొనలనుండి పాలవంటి ద్రవం డిశ్చార్జి అవుతుంది. బహిష్టులు ఆగిపోవడం లేదా రుతుక్రమం అడ్డదిడ్డంగా రావడం జరుగుతుంది. గర్భధారణశక్తి బాగా క్షీణిస్తుంది.

**పాలి సిస్టిక్ ఓవరియన్ సిండ్రోమ్ :** అండాశయాలపై చిన్నచిన్న సిస్టులు ఏర్పడి అండాశయాలు పెద్దవయ్యేటట్లు చేస్తాయి. ఇటువంటి పరిస్థితిగల మహిళలకు కొన్ని నెలలపాటు పీరియడ్స్‌రావు. వారి క్లిటోరిస్ పెద్దదిగా ఉంటుంది. శరీరం మీద ముఖం మీద అధికంగా రోమాలు పెరుగుతాయి. ఈ సిండ్రోమ్ గల మహిళలు సాధారణంగా స్థూలకాయులుగా ఉంటారు.

**ఎదుగుదల సమస్యలు:** పిట్యూటరీ గ్రంధి విడుదల చేసే మరొక హార్మోన్ ఎదుగుదలను అదుపు చేస్తుంది. ఎక్కువ హార్మోను విడుదలయితే మనిషి బాగా పొడవుగా ఎదుగుతాడు. తక్కువ హార్మోను విడుదలయితే మరుగుజ్జుగా తయారవుతాడు.

పెద్దవారిలో, ఈ హార్మోన్ (సొమటోట్రాపిన్ హార్మోన్) ఎక్కువగా ఉత్పత్తి అయితే వారి చేతులు, ముఖం, పాదాలు పొడువుగా కన్పిస్తాయి.

**సెక్సు గుర్తింపు సమస్యలు:** కొన్ని సందర్భాలలో హార్మోనుల మిశ్రమ ఫలితంగా గర్భస్థశిశువులు జన్మించిన తరువాత ఆడశరీరంలో మగశిశువు లేదా మగశరీరంలో ఆడశిశువు ఉన్నట్లు కన్పిస్తారు. ఇటువంటి ప్రకృతి ఆడే విచిత్రమైన ట్రిక్‌లను సరిదిద్దాలంటే మనిషికి శస్త్రచికిత్స, హార్మోనుల వైద్యం మాత్రమే శరణ్యం.

**పి.యమ్.యస్:** ఆడ మగ ఇరువురిని అధిక హార్మోనులు విచక్షణారహితులుగా చేసేస్తూ ఉంటాయి. ఆడవారు ఆత్మహత్యలు చేసుకోవడం లేదా ఇతరులను హత్య చేయడం వంటిపనులు బహిష్టుకు ముందు చేయడం గమనించవలసిన అంశం. ఇటువంటి వికృత చేష్టలకు కారణం ప్రీ మెన్‌స్టురల్ సిండ్రోమ్ (పి.యమ్.యస్) కారణమని గైనకాలజిస్టుల అభిప్రాయం. ఆడవారిలో మూడవ వంతుమందికి ఈ సిండ్రోమ్ ఉంటుంది. అంటే వారందరూ వికృత చేష్టలకు పాల్పడతారని కాదు.

పి.యమ్.యస్.కు కారణం ఆడవారి శరీరంలో ఆడసెక్సు హార్మోను సమతుల్యతలో లేకపోవడమే. ఇలా జరగడానికి కారణం ఆడవారు ఎదుర్కొనే ఒత్తిడి, నిస్పృహ, నిరాశ, విడాకులు పొందడం వంటి పలు అంశాలు అని పరిశోధకులు చెపుతున్నారు.

మగవారిలో ఎక్కువగా మగ సెక్సు హార్మోన్ టెస్టోస్టెరోన్ ఉండడంవల్ల వారి ప్రవర్తనలో విపరీతం కన్పిస్తుంది. ఖైదీలపై చేసిన పరిశోధనలలో ఎక్కువ మగసెక్సు హార్మోను ఉన్నకారణంగా 18 ఏళ్ళ వయసులోనే హింసాత్మకమైన నేరాలు చేసిన ఖైదీలను గుర్తించారు.

మనిషి అనేక కారణాలుగా ఆత్రుతతకు లోనవుతూ ఉంటాడు. బాస్, భార్య, (భర్త), పొరుగింటివారు వీరంతా మనిషిలో భయాన్ని, ఆత్రుతను కల్గించేందుకు హేతువులవుతారు. ఈ కారణంగా ఎడ్రినల్ గ్రంధులు విపరీతంగా స్పందిస్తాయి. ఫలితంగా హార్మోనులు ఆ సమయమంతా విడుదలవుతూనే ఉంటాయి.

ఇటువంటి పరిస్థితి కొత్త కొత్త ఆరోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. అయితే ఒకప్పుడు ఒత్తిడికి విరుగుడు లేదనుకునేవారు. కాని రిలాక్సేషన్ ఒత్తిడికి విరుగుడని ఇప్పుడు నిరూపించబడింది.

ఆడవారికి ఈస్ట్రోజన్ హార్మోనువల్ల పీరియడ్స్ ముందు, గర్భిణీ సమయంలోను వక్షోజాలు కొంచెం ఉబ్బుతాయి. అలాగని వక్షోజాలు చిన్నవిగా ఉన్న ఆడవారు ఈస్ట్రోజన్ హార్మోను తీసుకుంటే వారి వక్షోజాలు శాశ్వతంగా పెద్దవిగా తయారుకావు.

**జుట్టు ఊడిపోవడం:** స్త్రీలలో ఈస్ట్రోజన్ హార్మోన్ తక్కువగాను మగసెక్సు హార్మోన్ ఆండ్రోజన్ ఎక్కువగాను ఉండడంవల్ల తలమీద జుట్టు ఊడిపోవడం, శరీరం మీద ముఖం మీద అధికంగా రోమాలు పెరగడం సంభవిస్తుంది.

ఆడ, మగలలో యవ్వనంలో ప్రవేశించే సమయంలో వారి శరీరంలో అధికంగా మగ సెక్సుహార్మోన్ ఆండ్రోజన్ ఎక్కువగా ఉండడంవల్ల ముఖం మీద మొటిమలు వస్తూ ఉంటాయి. ఆ తరువాత తగ్గిపోతాయి. అలా తగ్గక పోతే చర్మవ్యాధి చికిత్సానిపుణులను సంప్రదించాలి.

## విజయాల పరంపర

హార్మోనులతో చికిత్సలు ఎన్నో విజయాలను తెచ్చిపెడుతున్నాయి. జంతువుల నుండి సేకరించిన థైరాక్సిన్‌తో చికిత్సలు చేసి థైరాయిడ్ గ్రంధి సృష్టిస్తున్న సమస్యలను ఎదుర్కొని చికిత్సలో విజయాలు సాధిస్తున్నారు.

ఇన్సులిన్ వాడకంతో షుగర్‌వ్యాధిని అదుపులో ఉంచగల్గుతున్నారు. మార్కెట్లో లభమయ్యే అనేక కృత్రిమ హార్మోనులు ఈస్ట్రోజన్ , ప్రోజెస్టెరోన్‌లు రకరకాల నిష్పత్తులలో కలిపి తయారుచేసినవే.

గర్భనిరోధక 'పిల్' ఇలా తయారుచేసినదే. ఇది పిట్యూటరీ గ్రంధిపై ప్రభావం చూపి అండం విడుదల కాకుండా చేస్తుంది. మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజన్ స్థాయి తగ్గిపోయి చర్మం ముడుతలు పడడం, యోని పొడిగా తయారుకావడం, గుండెజబ్బులకు దారితీయడం, కీళ్ళనొప్పులు ప్రారంభం కావడం వంటివి ఎదురవుతాయి. వైద్యునివద్దకు వెడితే సరిపడే హార్మోనులతో చికిత్స చేస్తారు.

హార్మోనులు శరీరంలో ఆడే వింత వింత నాటకాలను కనిపెట్టి వాటి ట్రిక్స్‌కు మనిషి లొంగిపోయి ఆరోగ్యం కోల్పోకుండా ఉండే రీతిలో వైద్యశాస్త్రం హార్మోనుల చికిత్సకు శ్రీకారం చుట్టింది. మనిషికి వయసు వచ్చినా యవ్వన ఛాయలు అదృశ్యం కాకుండా ఉండే విధంగా హార్మోనులు మనిషికి సేవలు అందిస్తాయి.

# "హిబ్రూలకు జన్మనిచ్చిన తెలుగు తల్లి"

- సంయుక్త కూనయ్య

మిసిమి అక్టోబర్ 2000 సంచికలో నా వ్యాసం "సుమేరియన్ ప్యారడైజ్ ల్యాండ్ 'తెల్‌మన్' భాష తెలుగు" అచ్చయ్యింది. అప్పటికది ఎవరూ వినని విషయం, అయినప్పటికీ సంపాదకులైన అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి "ధైర్యే సాహసే లక్ష్మి" అన్నట్టు, నడుంకట్టి ముందుకొచ్చి, ప్రతి మనిషి ఆలోచించేలా, సంపాదకీయం వ్రాసి, ఆ వ్యాసాన్ని ప్రచురించారు. అందుకు ప్రతిస్పందన చాలా ఘనంగా వుంది. అప్పటి ఆ నిప్పురవ్వ, ఇప్పుడు సూర్యుడిలా వెలుగుతుంది. 'మిసిమి' వ్యవస్థాపకులకు, సంపాదకులకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

అప్పటి ఆ వ్యాసం Telmu కి చెందిన వ్యాపారి Nanni, ఇరాక్‌లో వున్న Ur లోని వ్యాపారి Ea - Nasir కి 1794 BC లో వ్రాసిన తెలుగు భాషలోని ఉత్తరంతో ముగిసింది.[1]

Ea - Nasir ఇంట్లో వ్యాపారస్తులు రాసిన పలు ఉత్తరాలు దొరికాయి. Ea - Nasir[2] Ur నివాసి కావటంవలన చరిత్రపరిశోధకులు, బైబుల్లో చెప్పబడిన Abraham కూడ Ea - Nasir కి సమకాలికుడని అంచనావేసి, అబ్రహం యొక్క ఆచూకి కోసం ఇరాక్‌లోని ఊర్ ఆధారాల కోసం వెదికారు. కాని ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అబ్రహం ఇరాక్‌లోని ఊర్ నివాసి అయినప్పుడు, ఆధారాలు ఎందుకు దొరకలేదు? అనేది అర్థం కాని సమస్యగా మిగిలిపోయింది.

పూర్వం ఇరాక్‌ని పరిపాలించిన ప్రతి మహారాజు, అప్పటి వరకు వాళ్ళు పేరు విన్న ప్రతి రాజ్యం తమ అధీనంలోనే వున్నాయని శాసనాలు వేయించివున్నారు. వాళ్ళు తమ శాసనాల్లో పేర్కొన్న అన్ని రాజ్యాలు నిజంగానే వారి ఆధీనంలో వున్నాయా? తెలియని విషయం, తెల్‌మన్ తమ ఆధీనంలో వున్నట్టు వారు వ్రాసుకుని వున్నారు. కాని ఆంధ్రదేశంలో, ఆంధ్రదేశం ఒకప్పుడు అస్సిరియన్ల ఆధీనంలో వుండేదా? అంటే మనకు తెలిసినంతవరకు అలాంటి ఆధారాలేవి లభించలేదు సింధూ నాగరికతకు చెందిన లిపి చదవగలిగిన రోజున అలాంటి వివరాలు తెలిసే అవకాశం వుందేమో? అశోకుడు బ్రహ్మిలిపికి ముందు, మనకు వివరాలు తెలియజేసే లిపికి ఇంకేదిలేకపోవటం వలన, మన వివరాలే మనకు తెలియని పరిస్థితిలో వున్నాము. అందువలన ఆ కాలంలోని అస్సిరియన్ రాజ్య సరిహద్దు ఎక్కడి నుంచి, ఎక్కడి వరకు వుండేది? అని ఆలోచించటంకన్నా, వాళ్ళు చెప్పిన తెల్‌మన్ మనదైనప్పుడు, హోలీ బైబుల్లో చెప్పిన ఊర్ కూడ మనకు వుందా? అని పరిశీలించుకోవటం, మనింట్లో పని మనం చేసుకున్నంత సులభంగా వుంటుంది. కాబట్టి అదేపని నేను ప్రారంభించాను.

ఫలితంగా హోలీ బైబుల్లో చెప్పబడిన ఊర్ ఆంధ్రప్రదేశ్‌లో నాకు దొరికింది. నాకు దొరికిన ఊర్ అబ్రహాం నివసించిందే అనేందుకు వున్న ఆధారాలను ఈ వ్యాసంలో వివరిస్తున్నాను.

హిబ్రూలు చరిత్ర అబ్రహం అనబడిన అబరాంతో ప్రారంభమయ్యింది. ఆయన కల్దీ (Chaldee) కు చెందిన ఊర్‌లోను Haran లో నివసించినట్టు తెలుస్తుంది. ఉర్‌కు Habiru అనే పేరుకూడ వున్నట్టు, ఈ Habiru పదం నుంచే Hebre పదం పుట్టి వుండవచ్చునని పరిశోధకులు భావిస్తున్నారు.

---

కుమారి సంయుక్త కూనయ్య ప్రస్తుతం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైలం బ్రాంచ్‌లో Ph.D. చదువుతుంది.

ఊర్‌లో వున్న అబ్రహాం అక్కడి నుంచి బయలుదేరటంతో హిబ్రూల చరిత్ర ప్రారంభమయ్యింది. అలాగే 500 BC లో ఇజ్రాయిల్‌ని పరిపాలిస్తున్న రాజవంశానికి చెందిన Je-Coniah అనే బాలుడ్ని, అతడి పరివారాన్ని నెబుకెనెజర్ అనే మహారాజు బాబిలోనియాకి (ఇరాక్) ఎత్తుకెళ్ళి పోవటంవలన, King Golomon వంశానికి చెందిన Je-Coniah పరిపాలన సమాప్తం అయ్యింది. ఆ తర్వాత నెబుకెనెజర్‌కి అనుకూలంగవున్న, జూదా వంశానికి చెందిన మరొకర్ని ఇజ్రాయిలీ దేశానికి రాజును చెయ్యటం జరిగింది. కొత్తగా రాజైనతను కూడ Je-Coniah కి సహోదరుడి వరసే అవుతాడు. ఆ తర్వాత Je-Coniah 35 సంవత్సరాలు బాబిలోనియాలో గడిపిన తర్వాత, పర్షియన్ మహారాజు, బాబిలోనియా రాజును ఓడించటం వలన, Je-Coniah వారు విడుదలై ఆ దేశం వదలి వెళ్ళి పోయారు. వారు తిరిగి ఇజ్రాయల్ దేశం వెళ్ళలేదు. గోజన్ (Gozan) నది అవతలవున్న Habor, Hala, Haran వాళ్ళు చేరుకున్నట్టు హోలీ బైబుల్లో చెప్పబడి వుంది.

The Holly Bible Old Testment. It kings chapter - 17, Verse - 6. " In the Ninth Year of Ho - Shea." The king of Assyria Took Ga-Mari - A, and carried Israel away in to Assyria, and placed them in Hala and Habor by the River Gozan, and in the cities of the Medes. Holy Bible, old testament, I Chronicles chapter - 5, verse - 26. "And the God of Israel stirred up the spirit of pul king of Assyria, and he carried them away, even the reubenites, and the gadites, and the Half Tribe of Manas'she, and brought them unto Ha-Lah, and Habor and Hara and to the River Gozan, unto this day.

పైన చెప్పబడిన రెండు Verses లో పేర్కొనబడిన Ha-lah, Habor, Hara ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడవున్నాయి? అని మనం వెదకటం ప్రారంభిస్తే ముందు మనకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలి రాజులైన శాతవాహనులు కనిపిస్తున్నారు.

Hara (హర) పేరు మనరాష్ట్రంలో కర్నూలు జిల్లా ఆథోని తాలూక, మైకొదోని (Mikodoni) దగ్గర జంగాలిగుండ (Jangali Gunda)లో Boulder పై చెక్కబడిన శాసనంలో Sathvahani - Hara మరియు Sathavahana - Ratha,[3] పేర్లు కనిపిస్తున్నాయి.

Ha'lah లేదా Ha'la అనే పేరు శాతవాహన మహారాజుల వరుసలో వచ్చిన ఏడవ మహారాజుకు "హాల" అనే పేరు వుంది. ఆయన పరిపాలనాకాలం 19 AD నుంచి 24 AD వరకు చెప్పబడింది. Ha-la పదం Sa-ta గా కూడ మారుతుందని తెలుస్తుంది.[4] శాతవాహనులు 450 సంవత్సరాలు ఆంధ్రదేశంతో పాటు మరెన్నో రాష్ట్రాలను పరిపాలించినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. అంతకాలం వారు పరిపాలించినప్పటికి "వారు ఎవరు?" అన్న సమస్య ఇంకా, సమస్యగానే మిగిలివుంది.

శాతవాహనులకు హోలీ బైబుల్లో చెప్పబడిన, హాల, హర, పేర్లకుగల సంబంధం ఏమిటి? అని ఆలోచించటంవలన, శాతవాహనులు ఎవరు? అన్న ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది.

శాత, లేదా సాతాన అనే పదం హిబ్రు పదం. హిబ్రు భాషలో వారి దేవుడ్ని వారు యెహోవా అంటారు. ఆ యెహోవాకి వున్న మరెన్నో నామాలలో "సాతానా" అనే పేరు కూడవుంది. కాబట్టి శాతవాహనులు, ఇజ్రాయల్ దేశం నుంచి వచ్చిన వారని అర్థం అవుతుంది.

శాతవాహన అనే పదానికి అర్థం ఎమిటి? అంటే హిబ్రూలు, మొసస్ అధ్వర్యంలో ఈజిప్ట్ దేశం నుంచి వచ్చి సైనై కొండ దగ్గర ఆగినప్పుడు, కొండపైకి వెళ్ళిన మొసస్‌కు యెహోవా Ten Commandments ని చెక్కిన రెండు రాతిపలకలు ఇచ్చినట్టు, ఆ రాతి పలకలు తీసుకుని క్రిందికి వచ్చిన మొసస్, క్రింది తన జాతి వారు చేస్తున్న అకృత్యాలకు, ఆగ్రహించి వారి వైపు, తన చేతుల్లో వున్న Ten Commandments చెక్కిన రాతిపలకలు విసిరికొట్టగా, అవి పగిలి ముక్కలయ్యాయని, అక్కడ భూకంపం వచ్చి దుర్మార్గులు నశించారని తెలుస్తుంది. ఆ తర్వాత, మొసస్ మళ్లీ కొండపైకి వెళ్ళి, దేవుడిదగ్గర నుంచి మళ్ళీ Ten Commandments వ్రాసిన పలకలు తెచ్చాడు, అని కొందరు, లేదు, తొలుత తెచ్చిన రాతి పలకల ముక్కల్నే జాగ్రత్తగా మొసస్ వుంచాడు అని కొందరు అంటున్నారు. ఏదిఏమైనా మొసస్ దగ్గర యెహోవ ఇచ్చిన Ten Commandments వున్నాయి అనే విషయం బైబులే చెబుతుంది. మొసస్ తన వారిని తీసుకుని యెహోవ చెప్పిన పాలు తేనెలతో నిండిన రాజ్యం కోసం, నలుబై సంవత్సరాలు తిరిగాడు, ఆ సమయంలోనే Kishon ( Kanah) నది ఒడ్డున వారు ప్రయాణించారు, కృష్ణానది మన ఆంధ్రప్రదేశ్‌లో వున్న విషయం మనందరికి తెలిసిందే, "హోలీబైబుల్లో కృష్ణానది" జనవరి 2002 మిసిమిలో ప్రచురించారు. Holy Bible, Old Testament, Deuteronomy, Chapter - 10, Verse-7, " From Thence They Journeyed Unto Gud' Go-dah. From Gud'go-Dah To Jot'bath a land of rivers of waters.

పైవాక్యంలో గోధాపదం వుంది. గోదావరి నదికి పూర్వపు నామం గోధా. మనరాష్ట్రంలో మనకు మూడు ముఖ్యనదులున్నాయి. కృష్ణ, గోదావరి, పినాకిని (పెన్నా) నదులు మనకు తెలిసినవే, హిబ్రూ లిపిలోని మొదటి అక్షరం, రెండువ అక్షరం కలిస్తే Penna అవుతున్నాయి. ఈ పదం హిబ్రూలకు చాలా ముఖ్యమైనది.

అలా మొసస్ తన వారితో తిరుగుతున్నపుడు, తనదగ్గర వున్న Ten Commandments కి చెక్కతో పెట్టె చేయించాడు. దానికి బంగారు తొడుగు వుందని, రెండు చెరుబియంలు కూడా వున్నాయని తెలుస్తుంది. భగవంతుని శాసనాలను ఆ చెక్క పెట్టెలో వుంచి వారు, దాన్ని పల్లకిలా తమతోపాటు మోసుకు తిరిగారు. మొసస్ లెవీల ఇంటి పేరు కలవాడు కావటం వలన, భగవంతుడు, లెవీలకు ఆస్తుల నివ్వక, తనకు పూజారులుగా నిర్ణయించుకున్నాడు. హిబ్రూలు ఇజ్రాయల్ దేశం చేరుకున్న తర్వాత, కొంతకాలానికి డేవిడ్ మహారాజయ్యాడు, ఆయనది జూదా (Judah) ఇంటిపేరు. ఆయన తర్వాత, ఆయన కుమారుడు సొలమన్ (Soloman) మహారాజయ్యాడు, ఆయన భగవంతుడికి జెరుసలెంలో తొలి దేవాలయం నిర్మించి, ఆ ఆలయంలో Ark of the Ten Commandments ని వుంచాడు. సొలమన్ నావలు భారత దేశం వచ్చినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. జూదా ఇంటిపేరు వారు వరుసగా రాజులైనప్పటికి, ఇజ్రాయిల్ దేశం, రెండు రాజ్యాలుగా విడిపోయింది.

సొలమెన్ వార సత్వంలో వచ్చినవాడే బాలుడిగా రాజ్యాభిషేకం జరుపుకున్న Je-coniah, Je-Coniah, బంధువులలో రాజులైన వారి ద్వారా రెండవ ఆలయం జెరుసలేంలో కట్టబడింది. అప్పటికే Ark of The Ten Commandments జెరుసలేంలో లేకుండా పోయిందిని చరిత్ర కారులు చెబుతున్నారు. అప్పటి వరకు జూదా రాజవంశీయులు Ark of The Ten Commandments కి రక్షకులు (Custodians) గా వున్నారు. Coniah చరిత్ర తోపాటు Ten Commandments

చరిత్ర కూడ ఇజ్రాయిల్ దేశంలో లేకుండా పోయింది. ఆనాటి మనుషులు, వారితో పాటు యెహోవా ఇచ్చిన Ten Commandments ఎక్కడవున్నాయో? ఇంతవరకు తెలియలేదు. ఆంధ్రదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల ద్వారా, ఆ వివరాలు నేను కనుక్కోగలిగాను.

శాతవాహనులు సింహం[5] గుర్తు తమ నాణాలపైన ముద్రించి వున్నారు కాబట్టి, వారు జూదావంశస్తులని తెలుస్తుంది. ఇజ్రయల్‌ని పరిపాలించిన జూదా మహారాజుల గుర్తు సింహం. జూదా రాజ వంశస్తులు Ark కు రక్షకులు (శాత+వాహన, అనగా యెహోవా+వాహన అవుతుంది. యెహోవాకి ప్రతిరూపంగా హిబ్రులకున్నది Ark of Ten Commandments కావటం వలనను, దాన్ని వారు పల్లకిలా మోసుకు వెళ్ళే వారు కావటం వలన, యొహోవా వాహనం, లేదా శాతవాహనం, లేదా శాతవాహనగా దాన్ని చెప్పవచ్చును) కాబట్టి శాతవాహనకి అర్థం "Custodian of The Ark of Yehovah" (శాతవాహన రక్షక) గా తెలుస్తుంది.

శాతవాహన రాజులలో తొలిరాజు పేరు కూడ చరిత్రకారుల ద్వారా పలురకాలుగా చెప్పబడింది. Chimukha, Chimuka, Sindhuka Chimuk, Siri Chimukha Sata. పైన చెప్పిన పేర్లకున్న అర్థం ఎవరికీ తెలియదు. పైన చెప్పిన పేర్ల నుంచి, Chimukha నుంచి Chi, Sindhka నుంచి N, Chimukh నుంచి KH తీసుకుంటే Chinukh అనే పేరు వస్తుంది. హిబ్రూ భాషలో Chinukh పేరుకు చాలా ప్రత్యేకత వుంది. హిబ్రూలు పెర్షియా రాజ్యంలో వుండాగా వారి నందర్నీ చంపేందుకు పథకం రూపొందించబడింది. క్వీన్ ఎస్తర్ సహాయంతో వారు మరణించకుండా తప్పించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు Chinukh పండుగ ఇప్పటికి జరుపుకుంటున్నారు. ఈ పండుగనే Hanuka పండగ అనికూడ అంటారు.

Satana పదం ఇప్పటికీ హిబ్రులకు ఇంటి పేరుగా వుంది. మన రాష్ట్రంలో "సాతన" కులస్తులున్నారు. ఆంధ్రప్రదేశ్‌ని ఏలిన వేరే రాజులకు చెందినవారికి కూడా, హిబ్రూ పేర్లున్నాయి. Vashisthiputra Ehuvula Santamula II వుంది. Eliehuvaladasa=Eli అనే పేరు యెహోవాకి వున్న మరోపేరు. Ehu అనేది కూడ యెహోవా పేరే ఉత్తరభారత దేశంలో హిబ్రూలను "యెహోదియులు" అని పిలుస్తారు. యెహోవుల శాంతమూల ఇక్ష్వాకుల చివరిరాజు Elisiri = ఈయన ఇక్ష్వాకు జనరల్. ఇలా చూచుకుంటూపోతే ఆంధ్రప్రదేశ్‌లో హిబ్రులవునికి చాల ఎక్కువగానే కనిపిస్తుంది.

The Holy Bible, old testament numbers, chapter - 26. verse - 58. There are the families of the levites. The family of the libnites, the family of he Bronites, the family of the Mahlites, the family of the Muishites; The family of the Ko-rath-ites, and Ko'hath Begat Amram.

పై వాఖ్యంలోని ముషైటీలు పదం మనకు పరిచయమున్నదే, పూర్వం మూషికలు అనబడిన తెలుగువారున్నట్టు చరిత్ర చెబుతుంది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో మూషిక నగరం కూడ నిర్మించివున్నారు. ఆ నగరం శాతవాహన రాజుల క్రింద వుండేది.

Habor పదం, మూలం Ur, దీనినే Habiru అని కూడ అన్నారు. సుమేరియన్ ప్యారడైజ్ ల్యాండ్ అయిన తెల్‌మన్‌కి మూలనామం Ur లేదా Uru+Ha లేదా Uru+Ka. సుమేరియాలో దొరికిన తెలుగు భాషలో "క" హ గాను, 'హ' క గాను మారుతున్నాయి. ఉదాహరణకి, మెలుహ, మేలుక్క, ఈ

పదాలు మీరు లోగడ మిసిమిలో చదివినవే.[6] కాబట్టి ఆ కాలంలో మన తెలుగు భాషలో పేర్లలో "హ" ఎక్కువగా వాడారని తెలుస్తుంది. ఇండోయూరోపియన్స్ వచ్చిన తర్వాత, ఈ "హ" ని ఆధారంగా చేసుకుని సంస్కృత భాషని తయారు చేసి వుంటారు. ఇప్పుడు తెలుగులో చాలావరకు సంస్కృత భాష కలసివుంది అనుకుంటున్నారు. అది చాలా చాలా అన్యాయం. సంస్కృత భాషకి మాతృక తెలుగు తల్లి. అందుకు ఒక చక్కని ఆధారం - సుమేర్‌లోని తెల్‌మన్ రికార్డ్స్‌లోనే దొరికింది. ఆర్యులు వచ్చిన తర్వాతే సంస్కృతం ఉద్భవించిందని యావత్ భారతావిని ఇప్పటి వరకు ఒప్పుకుంది. అలాంటప్పుడు ఆర్యులు రాకపూర్వం, సంస్కృతం సుమేర్‌లో వుండే ప్రసక్తే లేదు. కాని Burrows[7] అనే ఆయన వ్రాసిన తెల్‌మన్ రికార్డులో "నిశక్తి అభినిభినిత్యముత్యం" అని వుంది. అది Flower of Immortality కి సంబధించినదిగా చెప్పబడింది.

నిశక్తి = అంధకారం, లేక విశ్వంలో నికాళి స్థలం అవుతుంది లేదా శక్తి లేనిది అనే అర్థం వస్తుంది.

అఖి = అఖిరులు, తెలుగువారు

నిఖి = నిఖిరు అనేది సుమేరియన్ కథల్లో చెప్పబడిన మన సూర్య కక్షలోవున్న పదవ గ్రహంగా చెప్పబడింది. ఈ గ్రహం సుమేర్ దేవతల నిలయం. నిఖిరు గ్రహం 3600 సంవత్సరాలకి ఒకసారి మన భూమికి దగ్గరగా వస్తుంది. ఇప్పుడు ఆ సమయం అయినట్టు, ఆగ్రహం భూమికి దగ్గరగా రావచ్చన్న అభిప్రాయం పరిశోధకులు వెళ్ళబుచ్చుతున్నారు. ఆగ్రహవాసుల్ని "అనునాకి"లుగా పరిశోధకులు పిలుస్తునారు. మన రాష్ట్రంలోని "పినాకి" నది అయిన పెన్నా నది వీరి పేరుకు అనుగణంగా వుంది. ఎంకి దేవుడు ఈ తెగకు చెందినవాడు.

నిత్యముత్యం = నిత్యం యవ్వనాన్నిచ్చే ముత్యం "నిశక్తి అభినిఖినిత్యముత్యం" చక్కని తెల్‌మన్ భాష సంస్కృతం ఎంత మాత్రం కాదు. ఎంకి దేవుడే వెంకటేశ్వరుడు, నిఖిరులకు 3600 సంవత్సరాల మనకాలం, వారికి ఒక సంవత్సరం అఖిరులు, నిఖిరులు కలసి నిశక్తిలో నిత్యముత్యం సాధించారు" అనే అర్థం అయివుండవచ్చును. అమృతం కోసం మానవులు దానవులు పాలసముద్రం చిలికిన కథకి సమీపంగా వుంది.

Habor ని Abur గా తీసుకుంటే, హిబ్రులు తమకథా అంతా ఒక్క పదంలో వివరించారు, అని భావించవలసి వుంటుంది. Ab+Ur = Abram+Ur గా చెప్పుకోవచ్చు. ఊరి నుంచి అబరామ్ వచ్చాడు. అదే ఊరికి హిబ్రులు తిరిగి వెళ్ళారు అనే అర్థాన్ని, గూఢంగా వివరించారు. హోలీ బైబుల్లో పదాలకు గూఢార్థాలున్నాయని, వాటిని కనుగొనేందుకు పరిశోధకులు ప్రయత్నిస్తూనే వున్నారు. తెల్‌మన్‌గా చెప్పబడిన ఊర్, అబరాం నివసించిన ఊర్ ఒకటే అని అర్థం అవుతున్నాయి. ఈ ఊర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూక, బాలయ్‌పల్లి మండలంలోని, కామకూరి గ్రామస్థులకు, పంటభూమిగా మారిపోయివుంది. నిమ్మతోటలతో నిండివుంది. కాని ఆ కాలం నుంచి ఈ కాలం వరకు "యావళమ్మ" గ్రామ దేవతగా ఇంకా పూజలందుకుంటుంది. భారత దేశ చరిత్రలో గ్రామదేవతల లిస్ట్‌లో యావళమ్మలేదు., హిబ్రుదేవుడైన యెహోవాకి వున్న మరో పేరు యావ్ (Yaw). కామకూరు గ్రామంలో బృందాని బలిజ కులస్థులుగా చెప్పబడుతున్నవారు నివసిస్తునారు. "తమ పూర్వీకులు ఎక్కడి నుంచో వచ్చారు" అన్న విషయం మాత్రం వారికింకా గుర్తువుంది. తాము హిబ్రులని కాని తమకున్న ఇంటి పేర్లు జ్యూయిష్ అని కాని వారికి ఈ క్షణం వరకు తెలియదు. ఇజ్రాయిల్ దేశం

ఎక్కడ వుందో? దానికి తమకువున్న సంబంధం ఏమిటో కూడ వారికి తెలియదు. మా అమ్మమ్మగారైన పెంచలమ్మ ఆ గ్రామంలో జన్మించటం వలన, నా పరిశోధనలో ఆ గ్రామానికివున్న విలువ తెలుసుకో గలిగాను. శాతవాహనులు జీసస్ క్రైస్ట్‌కూడ ఈగ్రామానికే చెందినవారు. శాతవాహనులు కామకూరు గ్రామానికి చెందిన వారెలా అవుతున్నారో తరువాత వివరిస్తాను. ప్రస్తుతం, కామకూరి గ్రామం వివరాలు తెలియజేస్తూ గ్రామాధికారి ఇచ్చిన సర్టిఫికేట్‌ను, గ్రామంలో వున్న హిబ్రు ఇంటి పేర్ల లిస్టుతోను వ్యాసం ఈ నెలకి ముగిస్తున్నాను.

హిబ్రు ఇంటిపేర్లుగా మీరు ఈ వ్యాసంలో చదివేవి, ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక్క కామకూరిలోనే కాక, శెట్టి బలిజ, వేరే బలిజ కులస్థులలోనే కాక బలిజ కులాలకి సంబంధం లేని వేరే కులాల్లో కూడ వున్నాయి. కాబట్టి ఇంటి పేర్లు చదివి ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది ఆశ్చర్యపడతారని నాకు తెలుసు. కాని ఇంటిపేర్లనేవి తరతరాలుగా వస్తున్నవి. కులాలకన్నా ముందు నుంచి వస్తున్నవి. కాబట్టి ప్రతి ఇంటి పేరు వెనుక, ఆ ఇంటి పేరు ప్రారంభం కావటానికి ఒక స్థలం పేరుగాని, ఒక ప్రాముఖ్యతవున్న మనిషి పేరు కాని, మరేదైనా ముఖ్యకారణంగాని వుంటాయన్న విషయం గుర్తుంచుకుంటే, ప్రతి ఇంటి పేరు వెనుక ఒక కథ వుంటుంది. ఆ కథ ఏమిటో తెలుసుకోవటం, మానవులంగా మనకున్న వారసత్వ ధర్మం అవుతుంది. నేను వ్రాస్తున్న లిస్ట్‌లో వున్న ఇంటి పేర్లే కాక, ఇంకా చాలా ఇంటి పేర్లు హిబ్రులకి సంబంధించినవి ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి. ఇంటి పేర్లకు కులంతోను, మతంతోను సంబంధం లేదు. గొప్ప, పేద తారతమ్యం ఇంటిపేర్లకు లేదు. కామకూరిలో వున్న బృందాని బలిజ కులంపేరు, భారత దేశంలోని కులాల లిస్ట్‌లో లేనందున, ఈ కులంవారు "O.C" అనగా Other Caste క్రింద పరిగణించబడినారు మనదేశంలో. హిబ్రులకు సంబంధించిన పై వివరాలన్ని ఇజ్రాయల్ దేశపు ప్రభుత్వానికి తెలియ జేశాను. వారు "జేన్ స్వాన్ బెర్గ్" అనే ఆలియా అధికారికి ఈ విషయాలు తెలపటం జరిగింది. రబ్బనికల్ కౌన్సిల్‌లో మిగిలిన విషయాలు చర్చించాలి. నేను ఇజ్రాయల్ దేశం వెళితేనే మిగిలిన పనులు చూసుకోగలుగుతాను. భగవంతుడు కరుణిస్తే, ఏదో ఒక రోజు ఆ పనులు కూడ చూసుకునే అవకాశం కలుగుతుందని ఆశిస్తున్నాను. అబరాం పూర్వీకులకు జన్మనిచ్చింది తెలుగు తల్లి. అబరాం వారసులు ఆంధ్రా నుంచి వెళ్ళి, ఈ జిప్టులో కష్టాలుపడి, ఇజ్రాయలీలుగా వెలుగొంది, బాబిలోనియాలో చెరసాలపాలై, తిరిగి, జీవన పోరాటంలో అలసిపోయిన వీరుల్లా ఆంధ్ర చేరుకున్న వారిని తీగకు కాయ భారం కాదన్నట్టు, తెలుగుతల్లి అక్కున చేర్చుకుంది. తెలుగు తల్లి రుణం, తనయులైన హిబ్రూలు తీర్చుకోలేనిది.

Research work I discovered that the Sathavahanas were from the Lost Tribes of Israel, who were dispersed from Israel in 2500 B.C.

The king Solomon's descendents jeconiah of the royal family was captured and carried in to Iraq by Nebuchadnezzar and later was freed by the Iranian king. The family of Coniah along with other tribes came to India and settled in Ur of Kamakur, as it was their ancestor Abraham's original home land.

I have gathered 21 Jewish I house names in the Kamakur village; the following is the list of these house names.

**III. House names of Andhra Pradesh found in Judaism.**

| Sl.No. | Family Names in the Kamakur Village | Existing Jewish Family Names in Israel | Jewish Tribes in the Holy Bible |
|---|---|---|---|
| 1. | Kooni | Coniah | Judah |
| 2. | Sarvepalli | Sarve | Judah |
| 3. | Kaasaram | Casar | Jadah |
| 4. | Meni | Meni | Joseph, Manashe |
| 5. | Kedhaar | Kedar | Kedar, Sons Of Ishmae |
| 6. | Nainaar | Nainar | |
| 7. | Seelama | Selama | Asher |
| 8. | Gunakala | Goncal | Naphtali |
| 9. | Matte | Matte | Levy |
| 10. | Kotte | Kotte | |
| 11. | Paalmaani | Palman | Reuben |
| 12. | Edla | Edla | Zebulun |
| 13. | Gudi | Gudi | Benjamin |
| 14. | Saakhi | Saki | Benjamin |
| 15. | Erri | Erri | Gad, Erities |
| 16. | Dhaasari | Dasar | |
| 17. | Borra | Borra | Esau(bozrah) |
| 18. | Pattem | Pattem | Ham |
| 19. | Muthyam | Motya | Nethinims |
| 20. | Chinthala | Cinta | |
| 21. | Poosala | Posal | |
| | The above family names recorded in the Kamakur village have no margin of error, 100% accurate. | The above family names taken from the internet have no Margin of error, 100% Accurate. | The above Tribes are taken form the Holy Bible |

**NOTE:** 1) Palli – meaning – village
For example: Sarvepalli = Sarve + Palli

2) Aram – meaning – Habitat.
For example: (a) Boudhdharamam
(b) Casaram = Casar + Aram = Kasaram

Village officer,
Kamakur, Balayapalli Mandalam,
Venkatagiri Taluq,
Nellore District,
Andhra Pradesh, INDIA.

*To whom soever concerned, this is to certify that kooni vimala's mother kooni Penchalamma, wife of kooni Balaiah was born in th village of Kamakur, to Sarvepalli Raagamma, wife of Sarvepalli Ramaiah.*

*Predesasor of the village of Kamakur was the village of Urpadu, now at preset this area is covered with Paddy fields, Lemon gardens and the village godess known as Yawlamma's temple.*

*The cast system of the village Kamakur mainly consist of the caste Brundhani Balija, also commonly known as the caste Gajula Balija the people of this caste burrie their dead. The family names under this caste madnly consist of the following :-*

| | | | |
|---|---|---|---|
| 1. Kooni | 2. Sarvepalli | 3. Kaasaram | 4. Meni |
| 5. Kedhaar | 6. Nainaar | 7. Seelama | 8. Gunakala |
| 9. Matte | 10. Kotte | 11. Paalamaani | 12. Edla |
| 13. Gudi | 14. Saakhi | 15. Erri | 16. Dhaasari |
| 17. Borra | 18. Pattem | 19. Muthyam | 20. Chinthala |
| 21. Poosala | | | |

**SIGNATURE OF THE VILLAGE OFFICER**

**Note:** Above is the scaned certificate from the village of Ficer of the Kamakur village on the list of family names and few details about the Kamakur village as well.

**Reference Books :-**


1. Geoffrey Bibby. "looking for Dilmun" ఇందులో నన్ని ఉత్తరం 1794 B.C. గా చెప్పబడింది. మిసిమిలోని వ్యాసంలో 1974 B.C. గా వ్రాసివున్నానన్న విషయం, గ్రహించి, సరైన సంవత్సరం 1794 B.C. గా మరోసారి తెలియజేసుకుంటున్నాను. ఈ పుస్తకం బహరైన్ ప్రభుత్వం వారు ప్రచురించారు.
2. "The Seafaring Merchants of UR" by. *A.L. Oppenheim.* Oriental Institute, Univesity of Chicago. U.S.A.
3. "Ancient and Medieval History of Andhra Pradesh." by *P.R. Rao.* Sterling Publishers Private Limited.
4. "Early History of The Andhra Country" by. *Dr.K. Gopalachari,* M.A. Ph.D. Published by University of Madras - 1976, Madaras University Historical Series - no -16 "in the Dravidian Prakrt of the Satavahana Epigraphs Ha some times place of Sa .............Hala = Sata. Page no. 37.
5. "Kotalingala Coinage of Satavahanas and other local rulers a profile" by *D.Raja Reddy, P. Suryanarayana Reddy.* Published by The Numismatic Society of Hyderabad (A.P). India. In scibed Coins. no. 21 Metal = Lead, Shape = Round, size = 1.9. cms. wt = 5.71 cms obverse = lion ...... legend on top = nara (na) reverse = ............. Nandipada.
6. సుమేరియన్ ప్యారడైజ్ "తెల్మన్" భాష తెలుగు? by సంయుక్త కూనయ్య 'మిసిమి' అక్టోబర్, 2000.
7. Burrows "The Epigrapher in Dilmun" Record.

# కన్నుల వైకుంఠం - వైకుంఠం చిత్రాలు

- కాంగ్రేగుల నాగేశ్వరరావు

లోకోభిన్న రుచిః. ప్రపంచంలో ఛాందసులు, పరమ ఛాందసులు ప్రాచీనమైన ప్రతి దాన్ని నెత్తి కెక్కించుకునేవారు; నవీనులు, అతినవీనులు, నవీనత తప్ప మరొకటి దగ్గరకు రానివ్వని వారు, మార్మికతను ప్రేమించేవారు, ద్వేషించేవారు, గీతా విన్యాసమే ముఖ్యమనే వారు, కాదు రంగులు లేనిదే రసమయము కాదనేవారు, రెంటినీ ఇష్టపడేవారు, ఇష్టపడనివారు; మీ రెవరయినా, మీ అభిరుచి ఎటువంటిదయినా సరే అందరినీ అలరించగల ఏకైక చిత్రకళా ప్రక్రియ వైకుంఠానిదే. అతని చిత్రకళను మెచ్చుకుండా ఎవరూ వుండలేరు. అతని చిత్రకళా శైలి ప్రాచీన దృష్టితో చూస్తే నవీనమని, నవీన దృష్టితో చూస్తే ప్రాచీనమని అనిపిస్తుంది. నిజానికిది రెండు భిన్నస్వరాల సంగీత సంగమం. సైగల్‌తో లతామంగేష్కర్ యుగళగీతం పాడినట్లనిపించే అలౌకిక మెలొడీ అది.

కరీంనగర్ జిల్లా బూరుగుపల్లిలో 60 సం॥ల క్రితం అతి సాధారణ కుటుంబంలో పుట్టి, పెరిగిన ఈ పిలగాడు, అక్షరాభ్యాసం నాడే 'అ' అంటే 'అమ్మ', 'ఆ' అంటే 'ఆవు' - అని అక్షరాలు నేర్చుకోవటమే కాదు. ఆ పదాల ఆకారాలను పలకపై వేసి తన తోటి పిల్లలకు చూపించేవాడు. పిల్లలు గుసగుస లాడుకోవటం, నవ్వుకోవటం గమనించిన మాష్టారు సారు ఒకసారి సంగతేమిటో తెలుసుకున్నాడు. పలకపై వైకుంఠం వేసిన బొమ్మలు చూసి, "కోమటోళ్ళ బిడ్డవు నీ కెందుకురా' బొమ్మలు, లెఖ్ఖలు నేర్చుకొని, వ్యాపారం చేసుకోక" అని మృదువుగా గదమాయించాడు. వైకుంఠం లెఖ్ఖలు నేర్చుకోనూ లేదు, మాష్టారు మాటల్ని లెఖ్ఖ చెయ్యనూ లేదు. జన్మతః అబ్బిన కళాతృష్ణ తోడుగా జీవన యానం సాగించాడు.

1960 వ సంవత్సరంలో హైదరాబాద్‌లో చేరడానికి వచ్చినపుడు పల్లెటూరి తనం పూర్తిగా వదలని పోరగాడతను... లక్ష్మాగౌడ్, సూర్యప్రకాష్‌లు కాలేజీలో అతనికి సీనియర్లు. విద్యాభూషణ్, కొండపల్లి శేషగిరిరావు, వడ్లమాని మధుసూధనరావు, సయ్యద్ మహ్మద్ లాంటి అతిరథుల వద్ద శిష్యరికం - ఒక మరపురాని అనుభవాన్ని మిగిల్చింది. లలిత కళాశాలలో నాలుగు సంవత్సరాల చదువు పూర్తయి, ఇక ఒక సంవత్సరంలో డిప్లమో చేతి కొస్తుందనగా ఒక చిన్న సమస్య (చిన్నది కాదు పెద్దదే) వచ్చి పడింది. కాలేజీ కమిటికీ అప్పుడు గుర్తుకువచ్చింది. వైకుంఠం మెట్రిక్యులేషన్ పాస్ కాలేదని. అది లేకుండా డిప్లొమో పొందటానికి అర్హత లేదని, కమిటీకి ఇది మామూలు విషయం కావచ్చు, కానీ అరకొర జీవన నేపథ్యంగల వైకుంఠాని కది పిడుగు పాటు. ఈ సాంకేతికపరమైన ఇబ్బందితో చదువును మధ్యలో ఆపి, పొట్టచేత బట్టుకొని బొంబాయి ప్రయాణమైనాడు. బ్రతుకు తెరువు కోసం కొంతకాలం ఉద్యోగం చేసి, చివరకు విజయవాడ వచ్చి ఆంధ్రా మెట్రిక్యులేషన్ పాస్ అయి, మళ్లీ హైదరాబాద్‌లోని కాలేజికి వచ్చి, మధ్యలో వదలిన చదువును పూర్తిచేసుకొని డిప్లమో అందుకున్నాడు. ఆ తరువాత

కాంగ్రేగుల నాగేశ్వరరావు, హైదరాబాదు, కళా సాహిత్యాలు అభిమాన విషయాలు.

మెరుగైన విజ్ఞానం కోసం బరోడా లలిత కళాశాలకు పయనమయ్యాడు. అక్కడ అనేక మందికి స్ఫూర్తి ప్రదాతయిన చిత్రకళా ఘనాపాటి సుబ్రహ్మణ్యం వద్ద తనకళకు మెరుగులు దిద్దుకున్నాడు.

అప్పటి బరోడా జీవితం గురించి చెబుతూ, "బరోడా కాలేజీలో విద్య ఒక మరపురాని అనుభూతి మిగిలిన కాలేజీలకు దానికి ఎంతో తేడా వుంది. లలిత కళాశాలకు అనుబంధంగా సంగీత కాలేజి వుండేది. గొప్పగొప్ప సంగీతకారులతో కచేరీలు చేయించేవారు. బిస్మిల్లాఖాన్ సంగీతం అప్పుడే విన్నాను. ఇది నిర్బంధంగా అమలు పరచేవారు. సంగీతానికి, చిత్రకళకు సంబంధం ఏమిటని ఎవరూ ప్రశ్నించకూడదు. అది రూపమైన కళలకు మూలరూప మొక్కటేనని. ఈనాడు మనం చూస్తున్న కళలన్నీ, ఆ ఆదిరూపం నుంచి వచ్చిన శాఖలనే భావించేవారు. అంతేకాదు ఆ కాలేజీకి అనుబంధంగా ఫిలింసొసైటీ కూడా వుండేది. ఎంతో అరుదైన, ఊహకు అందని అందమైన చలన చిత్రాలనెన్నిటినో అక్కడ చూశాను. ఆ కాలేజీని, అక్కడి వాతావరణాన్ని మర్చిపోవటం కష్టం" అంటాడు వైకుంఠం. అయితే అక్కడ ఒకటిన్నర సంవత్సరాలు మాత్రమే వుండి తిరిగి హైదరాబాద్ చేరుకున్నాడు.

బరోడా కాలేజీలో చదువుతున్నపుడు ఆచార్య సుబ్రహ్మణ్యం చెప్పిన మాటలు ఈ నాటికీ తన చెవులలో మార్మోగుతున్నాయంటాడు. ఆయనెప్పుడూ ఒక్కటే చెప్పేవారు "నీవు నీలోని ఆలోచనలను పెంపొందించు. కళా భావన ముందు మనస్సులో జనించాలి. అక్కడే రూపుదిద్దుకొని బయటకు వచ్చిన తరువాతనే కేన్వాస్‌పై పెట్టాలి." ఆయన చెప్పిన ఈ మాటలు వైకుంఠం ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చివేశాయి. సంశయాత్మకంగా వుండే సంధిగ్ధావస్థల నుంచి బయట పడేశాయి. ఇంకా సుబ్రహ్మణ్యం ఇలా అనేవారు "నీవు ఒక చీకటి గదిలోకి ప్రవేశించావు, ఆ గోడలను తచ్చాడుతూ వెలుతురు ప్రసరించే కిటికీనీ నీకు నీవుగా అన్వేషించి చేరుకోవాలి. కిటికీ దొరికి తలుపు తెరిస్తే అంతా వెలుతురే, నీ గమ్యం నీకు స్పష్టంగా కనిపిస్తుంది. నీలోని స్పందనలకు రూపం ఇవ్వగలుగుతావు." "ఆనాటి నుండి ఈనాటి వరకూ ఆయన మాటలు అంతర్వాహినిగా ఎప్పుడూ వినిపిస్తూనే వుంటుంది, నన్ను నడిపిస్తూనే వుంటుంది" అంటాడు వైకుంఠం.

హైదరాబాద్ వచ్చిన తరువాత మొదలయింది జీవన సమరం. అక్కడ ఎత్తు పల్లాలు లేవు. అన్నీ అగాధాలే. వెలుగునీడలు లేవు. అన్నీ చీకట్లే. ఈ ఆర్థిక అస్థిరత్వం ఎంతగా బాదిస్తున్నా అంతరంగంలో ఒకటే తపన తన కళను తాను ఎలా ఉద్ధరించుకోవాలి? నిజాయితీగా, శాస్త్రీయంగా కష్టపడి ఎలా పైకి రావాలి? ఎలా గుర్తింపబడాలి అనే ఈ పట్టుదల రోజు రోజుకీ బలపడసాగింది. ఈ అంధకారంలో ఒక విద్యులత లాంటి మెరుపు - అదే 'మా భూమి', 'రంగులకల' చలన చిత్రాలు. 'మా భూమి' చిత్రానికి కళాదర్శకత్వ బాధ్యత చేత బట్టాడు. ఆ చిత్రం తరువాత వచ్చిన 'రంగులకల' చిత్రంలో ఆధునిక చిత్రకళ, చిత్రకారుడు సమాజంలో ఎదుర్కొనే సమస్యలను భూమికగా ఎన్నుకున్నాడు 'మా భూమి నరసింగరావు' (తెలుగు చలన చిత్ర సీమలో వాస్తవ శైలికి శ్రీకారం

చుట్టినవాడు). ఈ చిత్రానికి నరసింగరావు నిర్దేశకుడయితే, రంగస్థల నేపథ్య బాధ్యత వైకుంఠానిది. ప్రముఖ కార్టూనిష్టు, రచయితయిన మోహన్ ఈ ఇద్దరి మిత్రుల మధ్య వారధిగా పనిచేశారు. ఈ చిత్రం కష్టకాలంలో ఊతమిచ్చి నిలబెట్టింది. ఈ చిత్రం టైటిల్స్‌లో అక్షరాల వెనుక (బాక్‌గ్రౌండ్‌లో) వైకుంఠం చిత్రాలు మనకు కనిపిస్తాయి. ఈ చిత్రం ద్వారా వైకుంఠం చిత్రాలు దేశమంతా చూసే అవకాశం కలిగింది; గుర్తింపు పెరిగింది.

గత రెండు దశాబ్దాలుగా తోట వైకుంఠం కళా తోట మాలిగా వినూత్నమయిన పుష్పాలను తన స్థాయిలో నిలబెట్టిన చిత్రాలు "తెలంగాణా ముత్తయిదువలు."

ఈ స్త్రీలెవ్వరూ, గులాబీ రంగు చెక్కిళ్ళ 'మోనాలిసాలుకారు, ఎందరో చిత్రకారుల కుంచె నుంచి జాలువారిన 'అభిసారికలు'కారు. కిషంగార్ చిత్రాలలో కనిపించే రాజస్థానీ కన్యకామణులంత కన్నాకారు. వీరంతా ఆరుగాలం కష్టపడి ఎండలో మాడే కష్టజీవులు. అందుకే వారి శరీర ఛాయ నల్లగా వుంటుంది. వెడల్పయిన అంచుగల ముతకరంగు చెంగావి చీరలు కట్టుకొని, చుక్కల జాకెట్టు తొడుక్కొని, చేతినిండా గాజులు వేసుకొని, వేళ్ళకు ఉంగరాలు ధరించి, మెడకు నాను, కంఠెలాంటి ఆభరణాలతో, చెవులకు పోగులతో, నుదుటపై పసుపురంగు పట్టేతో, దానిపై రూపాయి కాసంత కుంకుమ బొట్టుతో నిర్మలమైన ప్రశాంతతో, తొణికిసలాడే వినయంతో, శ్రమ సౌందర్యానికి ప్రతీకలయిన సాలభంజికలుగా కనిపించే ఈ నల్ల కలువలు పదహారణాల తెలుగుతనంతో తొణికిసలాడే మనింటి ఆడబడుచులు. దానికి సాక్ష్యంగా ఈ చిత్రాల కింద తెలుగులో మాత్రమే సంతకం చేస్తాడు వైకుంఠం. ఇవేకాదు వైకుంఠం వేసిన ఇతర చార్కోలు చిత్రాలు అంతర్జాతీయ స్థాయికి తక్కువ లేకుండా వుంటాయి. సామాన్యంగా వైకుంఠ వేసే చిత్రాలు రెండు లేదా మూడడుగుల పొడవు, వెడల్పుల కంటే ఎక్కువ వుండవు. చిత్రాలు చిన్నవయినా ఎంత పెద్ద చిత్రాల మధ్యనున్నా మనల్ని ఆకర్షిస్తాయి. వాటిలోని రేఖా సౌందర్యం, వర్ణ సమ్మేళనం మనల్ని కట్టి పడేస్తాయి.

సుష్మాభెహల్ అనబడే వైకుంఠం వీరాభిమాని, ఆయన జీవితాన్ని, చిత్రాలను పొందుపరచి ఒక ఉత్కృష్టమయిన పుస్తకాన్ని (వెల 2,500 రూ.) తీసుకొని వచ్చి ఆయనను ప్రపంచానికి పరిచయం చేసింది. సుమారు పదిహేను లక్షల రూపాయల పై బడి ఖర్చు చేసిందామె. ఇంత వరకూ ఏ తెలుగు చిత్రకారునిపై ఇంత భారీస్థాయిలో పుస్తకం రాలేదు. పది సంవత్సరాల క్రితం M.T.V. లాంటి బహుళ జాతి సంస్థ తమ ఛానల్‌లో ప్రసారం చేసిన ఒక పాట వైకుంఠం చిత్ర నేపథ్యంతో సాగుతుంది. ఈ సంగతి నేనాయనకు చెప్పే వరకూ ఎల్లలు దాటి ప్రయాణిస్తున్న తన కీర్తి ఆయనకు తెలియదు. కాస్సేపు ఆనందించి వెంటనే తన పనిలో తాను నిమగ్నమైనాడు వైకుంఠం. అతను ఎప్పుడూ అంతే రంగుల రాగాల ప్రపంచంలోకి నిత్యం ప్రయాణించే అంతర్ముఖుడు. ఆత్మస్తుతి పరనిందా మచ్చుకయినా కానరాదతనిలో. చిత్రకళపై అతనికి నిశ్చలమైన దృక్పథం వుంది.

విద్యార్థిగా వున్నపుడు మొదట్లో డచ్ చిత్రకారుడయిన విన్సెంట్ వాన్‌గో అతని అభిమాన చిత్రకారుడు. తరువాత పాల్‌గాగున్ చిత్రాలు అతన్ని ఆకర్షించాయి. ప్రాచీన భారతీయ చిత్రకళలో ఎన్నో గొప్ప చిత్రాలున్నాయి. వాటి చిత్రకారులెవరో మనకు తెలియదు. లేపాక్షిలోని కుడ్య చిత్రాలతన్ని అమితంగా ఆకర్షించాయి. అమృతషేర్ గిల్ చిత్రాల పట్ల ఆరాధనా భావముంది. ఆమెను అత్యంత ప్రతిభావంతురాలయిన నవీన చిత్రకారిణిగా పరిగణిస్తాడు వైకుంఠం. సంగీతం గురించి చెబుతూ "చిత్రకారులందరూ సంగీతాన్ని ఎక్కువ ఇష్టపడతారు. సంగీతానికి, చిత్రకళకు దగ్గర సంబంధం వుంది. కానీ ఎందుకో సంగీతం తెలిసిన వాళ్ళు చిత్రకళను మాత్రం అంత ఎక్కువగా ప్రేమించరంటాడు.

అంతర్జాతీయ స్థాయికి వెళ్ళినా పసి తనపు అమాయకత్వం ఇంకా వీడలేదు. ఆత్మీయులతో ఏ విషయం దాచకుండా మనస్సు విప్పి మాట్లాడతాడు. ఒకానొక ఏకాంత సమయాన తన జీవితంలో చవి చూసిన నిమ్నోన్నతాలు గురించి చెబుతూ (వైకుంఠం మాటల్లో చెప్పాలంటే)

"1982వ సంవత్సరం వరకూ జీవితం ఎలాగో వెళ్ళ దీశాను. ఆ సంవత్సరం మా అమ్మ చనిపోయింది. మంచం పట్టిన ఆమెను చూడడానికి మా పల్లెకి వెళ్ళాను. మృత్యుముఖంలో వున్న ఆమెను చూసి దుఃఖం ఆపుకోలేకపోయాను. ఆమె నన్ను చూస్తూ, 'నా గురించి బాధపడకు బిడ్డా, వెళ్ళి నీ బిడ్డల గురించి ఆలోచించుకో, నీవు అమాయకునివి, ఎలా బ్రతుకుతావో ఏమో' అంటూ నన్ను ఓదార్చి కన్ను మూసింది. ఆ తరువాత 1985 వ సంవత్సరంలో నాకు బాలభవన్‌లో ఉద్యోగం వచ్చింది. నెల జీతం 1650 రూపాయలు. అది నాకెంతో ఊరట. నేనెంతో ఆనందించిన రోజది. నా తల్లి నన్ను కంటే బాలభవన్ నాకు జీవితం ప్రసాదించింది. అప్పటికే నాకు ఇద్దరు మొగ బిడ్డలు, ఒక ఆడపిల్ల. నా జీతం డబ్బు మొత్తం నా భార్యకిచ్చేవాన్ని. ఏంతో బాధ్యతాయుతంగా ఖర్చు పెట్టేదామే. ఈ సంసార నౌకను ఎట్లా నెట్టుకొచ్చిందో ఆమెకే తెలియాలి. ఆ జీతంతో నేను, నాకుటుంబం హాయిగా జీవించాం. అప్పుడప్పుడూ పిల్లలు వేసే చిత్రాలకు న్యాయనిర్ణేతగా వెళ్ళేవాణ్ణి. దానికిగాను నాకు 100 రూ॥లు పారితోషికంగా ఇచ్చేవారు. ఆ దినం మా ఇంటిల్లి పాదికి పండుగే!... ఈనాడు నాకు ఊహకందని గుర్తింపు వచ్చింది. ఆర్థిక ఇబ్బందులు లేవు. ఇంగ్లండ్‌లో నా ప్రదర్శన జరిగింది. ఎందరో నా చిత్రాలను ప్రశంసించారు. ఇంగ్లండ్‌లో వుండగా అదే ఆలోచన. ఎక్కడ నుండి ప్రారంభమయి ఎక్కడకు సాగుతుందీ ప్రయాణం. నా ఈ విజయాన్ని చూడడానికి అమ్మలేదు"... అంటాడు బాధగా.

ఆమె ఇప్పుడు లేకపోవచ్చు, కానీ ఆమె ఆత్మ లక్షలాది అభిమానుల కన్నులగా మారి వైకుంఠం చిత్రాలను ప్రపంచ వ్యాప్తంగా వీక్షిస్తున్నాయి.

(ఈ సంచిక నాలుగు అట్టలపై చిత్రాలు వీరివే)

# దేవీప్రసాద్ చటోపాధ్యాయ 'భారతీయ తత్త్వశాస్త్రం - ఒకస్థూలపరిశీలన'

- ముంగర జాషువ

భారతీయ తాత్త్విక రంగంలో దేవీప్రసాద్ చటోపాధ్యాయ పేరు సుస్థిర స్థానాన్ని పొందింది. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నుంచి గోపీచంద్ వరకు భారతీయ తత్త్వశాస్త్రం గురించి అనేక రచనలు వెలువడినా, దేవీప్రసాద్ రచించిన 'భారతీయ తత్త్వశాస్త్రం - సులభ పరిచయం, 'లోకాయుత,' 'భారతీయతత్త్వ శాస్త్రం సజీవ నిర్జీవ ధోరణులు' అనే రచనలు కొంచెం భిన్నమైనవి. తొలుత, ఈ గ్రంథాన్ని చదివి, డా॥ సంజీవదేవ్ గారికి నేను లేఖ వ్రాసినప్పుడు, అందుకు ఆయన తిరుగు జవాబు వ్రాస్తూ (10-08-1987) "ఇతర తాత్త్వికుల కంటే దేవీ ప్రసాద్ భిన్నతాత్త్విక దృష్టి కలవాడు. దీనిలో ఆయన సర్వస్వతంత్రుడు. గొప్ప దర్శనాచార్యుడు ఆయన. ఆయన ఫిలాసఫీలో థియోలజి తక్కువ వుండి ఫిలాసఫీయే ఎక్కువ వుంటుంది. ఆయన దృక్పథం చిన్మయం కంటే మృణ్మయంగా ఎక్కువ వుంటుంది. ఆయన తత్త్వం ఎక్కువ తర్కబద్ధం కనుక హేతుబద్ధం కూడా" అని అన్నారు. అందువలన, 1978లో విశాలాంధ్రవారు ప్రచురించిన ఈ గ్రంథాన్ని 1987 నుంచి అప్పుడప్పుడు అధ్యయనం చేయటం జరిగి "భారతీయ తత్త్వశాస్త్రం - సులభపరిచయం" అనే గ్రంథాన్ని స్థూలంగా పరిచయం చేయాలనే తలంపు, ఇప్పటికి అక్షర బద్ధం అయింది.

దేవీప్రసాద్ అనేక గ్రంథాలు రచించినప్పటికీ అనువాదాల్లో 'భారతీయ తత్త్వశాస్త్రం - సులభపరిచయం,' 'లోకాయత' అనేవి ప్రముఖమైనవి. ఏ రచయితకైనా పేరు ప్రతిష్ఠలు తెచ్చిన రచనలనే సామాన్యంగా ఇతర భాషల్లోకి అనువదించడం జరుగుతుంది. ఇది దేవీప్రసాద్‌కి కూడా వర్తిస్తుంది.

ఈ తత్త్వశాస్త్ర గ్రంథానికి "భారతీయ తత్త్వశాస్త్రం - సులభ పరిచయం" అని పేరు పెట్టబడినా, అది సామాన్య పాఠకునితో పాటు 'తత్త్వశాస్త్రం' అధ్యయం చేసే వారికి కూడా క్లిష్టతరంగానే ఉంటుంది. ఆదిమ సమాజం నుంచి, మత ధోరణుల నుంచి భారతీయ తాత్త్విక దృక్పథం ఏ విధంగా పరిణామం చెందినదీ వివరిస్తూ, మన చింతనా ధారలోని సజీవ, నిర్జీవ ధోరణులను సహేతుకంగా విపులీకరించారు. ఆయన నూరుకు పైగా తాత్త్విక గ్రంథాలను పరిశోధించి ఈ గ్రంథాన్ని రచించినా ప్రజ్ఞాశాలి దేవీప్రసాద్ గురించి ప్రసిద్ధ భారతీయ తత్త్వశాస్త్ర అధ్యయన వేత్త, జర్మన్ ప్రొఫెసర్ వాల్డర్ రూబెన్ మాటల్లో "ఈ నూతన రచన 'భారతీయ తత్త్వశాస్త్రం' ఆ తాత్త్విక సంపదను, తన దేశ ప్రజలలో వ్యాప్తి చేయడానికి ఒక ప్రయత్నం. భావ సంస్కర్తగా దేవీప్రసాద్ చటోపాధ్యాయ తన ప్రజలపట్ల బాధ్యతను గుర్తెరిగిన వారు. జాతీయ పునరుజ్జీవనం కొరకు భారత ప్రజలు పోరాడుతున్నారు. సామ్రాజ్యవాదానికి, సైనికత్వానికి వ్యతిరేకంగా అభ్యుదయం, మానవత్వం శాంతుల కొరకు ప్రపంచ వ్యాపిత పోరాటం జరుగుతున్న కాలంలో వారున్నారు. 'నేటి తత్త్వశాస్త్రం'లో వ్యాసం రాస్తూ ఈ రచయిత ఆ విషయాన్ని ప్రస్తావించారు. కనుక, వారు ఈ గ్రంథాన్ని మార్మికులు, స్థాప్నికుల దేశం భారతదేశం అనే పాతకాలపు భావాన్ని నివారించడానికి వ్రాశారు" అని అన్నారు. అదే విధంగా దేవీప్రసాద్ రచనల యొక్క అంతస్సూత్రాన్ని వివరిస్తూ "భారతీయ తత్త్వశాస్త్రంపై భారతీయ పరిశోధనల్లో నూతన అధ్యాయాన్ని

ముంగర జాషువ, కెనాల్సు, "గీతిక" హిల్‌కాలని, నల్లగొండ జిల్లా.

తెరిచాయి. సర్వదర్శన సంగ్రహంలో మాధవాచార్యులు లోకాయతను అన్నిటికంటె హీనస్థానంలోను, అద్వైతాన్ని అన్నిటి కంటె ఉన్నత స్థానంలోను ఉంచారు. భౌతికవాది అయిన దేవీప్రసాద్ దానికి వ్యతిరేక మార్గంలో సూత్రీకరించారు" అని అన్నారు.

జర్మన్ - భారతీయ అధ్యయన వేత్త ప్రొఫెసర్ వాల్టర్ రూబెన్ పీఠికను బట్టి, భారతీయ తాత్త్విక ధోరణుల్లోని "సాంప్రదాయ వైఖరులను" మూఢనమ్మకాలను, అహేతుక దృక్పథాలను దేవీప్రసాద్ నిరాకరించి వాటి స్థానంలో హేతుబద్ధమైన భౌతికవాద ధోరణులను బలపరుస్తూ, భారతీయ తత్త్వశాస్త్రాన్ని పునర్నిర్వచించినట్లు తెలుస్తుంది. ఇది ఎంతో సమర్థనీయమైన విషయం.

ప్రాచీన భారతీయ ఆలోచనా ధోరణుల్లోని మౌలిక అంశాలు, ప్రకృతి పూజ, మూర్తిపూజ లాంటి అంధవిశ్వాసాలు ఏ విధంగా తర్కబద్ధం అయి కొత్త ధోరణులను అరికట్టి, పాత సాంప్రదాయక ధోరణులకు పట్టం కట్టిందీ ఈ గ్రంథంలో వివరించడం వలన మంత్ర విద్యల నుంచి, మతం నుంచి, ఆచారాల అనాచారాల నుంచి తాత్త్విక దృష్టిని వేరుపరచి పునఃసమీక్షించుకోవలసిన అవసరాన్ని దేవీప్రసాద్ చెప్పక చెప్పినట్లయింది. భారతీయ చింతనాధారను ఔపోసన పట్టిన రచయితగా, మేధావిగా, తన హేతువాద దృక్పథాన్ని భారతీయ తాత్త్విక ధోరణులపై 'పరచడం' వలన వాటిలోని అంతస్సారం, డొల్లతనం బహిర్గతం కావడానికి తోడ్పడినట్లయింది. తత్త్వశాస్త్రం అధ్యయన శీలురకు ఒక 'క్రొత్త దృక్కోణాన్ని' అందించే ప్రయత్నంలో శ్రీదేవీ ప్రసాద్ చటోపాధ్యాయ సఫలులైనారు.

దేవీప్రసాద్ తన గ్రంథంలో "భారతదేశంలో అనేక ప్రయత్యామ్నాయ తాత్త్విక దృక్పథాలకు ఉనికి అతి ప్రాచీన కాలంలోనే వున్నది. తర్వాత జరిగిన కార్యకలాపమంతా, కనీస ఉద్దేశ్యంలోనైనా ఈ మౌలిక భావాల అభివృద్ధి జరిగింది. ఒకరి తరువాత మరొకరు దార్శనికులు వచ్చారే కాని, మౌలికంగా కొత్త దర్శనాన్ని ఇవ్వడానికి మాత్రం కాదు. ప్రతివారు ఏదో ఒక దర్శనానికి ప్రతినిధులుగా వుండి, దానిని రక్షించగోరి దానిని తిరిగి తర్కబద్ధం చేసి ఆ పూర్వీకుల వాదనలను పటిష్టం చేయాలనుకొన్నారు. అంతే గాని, వాటిలోని దోషాలను పట్టుకోవడానికి ప్రయత్నించలేదు" అని అన్నారు. అయితే ఈ విశ్లేషణ బుద్ధునికి వర్తించదు.

ఈ విశ్లేషణలో కొంత వైరుధ్యమున్నా, ఎక్కువగా వాస్తవం లేకపోలేదు. అయితే ప్రతి దేశంలోనూ, వైజ్ఞానిక, తాత్త్విక భావాలకు గ్రహణం పట్టి, శతాబ్దాల పాటు భావపరిణామం ముందుకు పోలేని పరిస్థితులు కన్పిస్తాయి. ఆయా కాలాల్లోని రాచరిక, నియంతృత్వ ప్రభుత్వ వ్యవస్థలు, తమ ఉక్కు పాదాల తోటి జ్ఞానవంతమైన తాత్త్విక ధోరణులను తొక్కిపట్టాయి. అదే విధంగా 21 శతాబ్దంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో సైతం, విభిన్న మత ధోరణుల ప్రాబల్యం అధికమయి తత్త్వశాస్త్రాన్ని, చింతనను, జ్ఞానమీమాంసను అరికట్టడంలో పై చేయిగా ఉండి విజయాన్ని సాధిస్తున్నవి, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో! అందువలన దార్శనికులను కూడా వారి కాలం నాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు కొంచెమో గొప్పో శాసించి, వారి ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు. అందువలన దార్శనికులు పొందే సంఘర్షణ చెప్పనలవికాదు. సోక్రటీస్ నుంచి ఆచార్య కొత్త సచ్చిదానంద

మూర్తి వరకు వారి వారి జీవితాల నుంచి 'మౌనంగా' నిష్క్రమించవలసిందే! సామాజిక వ్యవస్థతో ప్రత్యక్ష సంబంధం లేకపోవడమే ఇందుకు కారణం. సమాజంలో ప్రభుత్వంలో తమ సిద్ధాంతాలను, ఆలోచనా ధోరణులను ఆచరణరీత్యా అవలంబింపజేసి పునర్జాగృతి కల్పించాలని ప్రయత్నించిన వారిలో ప్రధానంగా బుద్ధుడు, ప్లేటో ప్రముఖులు. ప్లేటో విఫలుడైతే, బుద్ధుడు సఫలుడైనాడు.

బౌద్ధ, జైనాలు, బ్రహ్మసూత్రాలు, వైశేషిక, సాంఖ్య, న్యాయ దర్శనాలు, కొన్ని చార్వాక సూత్రాలు, ఉపనిషత్‌లను స్థూలంగా గమనిస్తే ప్రాచీన భారతంలో సత్యాన్వేషణకై ఎంత కఠోర పరిశ్రమ, జ్ఞాన, యోగ, కర్మమార్గాలలో జరిగిందో స్పష్టమౌతుంది. అందువలన వివిధ తాత్త్విక ధోరణుల్లోని తత్త్వ మీమాంస, ప్రాచీన భారతంలో తమలో తాము సంఘర్షించుకుంటూ, విశ్లేషించుకుంటూ జిజ్ఞాసను సజీవవంతంగా ఉంచాయని ద్యోతక మౌతుంది. తత్త్వశాస్త్రానికి ఎక్కువకాలం మత వైఖరులను ఎదుర్కొవడంతోనే సరిపోతుంది. అయితే కొంత రాజీధోరణికీ కూడా ఏర్పడింది. ఆ విషయాన్నే దేవీప్రసాద్ చక్కగా విశ్లేషించారు. ఈ విధంగా "తాత్త్విక శిఖరాగ్రాలను మన దార్శనికులు చేరినప్పటికీ, సాంప్రదాయ విద్యలకు, అంధవిశ్వాసాలకు వారి మనస్సులో ఓర్పుతో తావిచ్చారు. మరొక రకంగా చెబితే ఆదిమ విశ్వాసాలు, అభివృద్ధి చెందిన దర్శన శాస్త్రం. ఈ రెండూ కలసి ఇక్కడ జీవించినాయి. ఈ సహజీవనం ఇక్కడ అనివార్యమైంది" అని అన్నారు.

వివిధ మతాల పట్ల దర్శనశాస్త్రాలు రాజీధోరణిని అనుసరించడం సమర్థనీయం కాకపోయినప్పటికీ, అది దర్శనకారుల మనుగడ దృష్ట్యా తప్పని సరి అయింది. అయితే ఆనాటి బుద్ధుని భావ విప్లవం అహేతుక మత దోరణులను కొంత వరకు అరికట్టగలిగింది. ఈ విషయాన్ని దేవీ ప్రసాద్ కొంతలో కొంత స్పష్టం చేశారు. అందుకే తన పీఠికలో "భారతీయ తత్త్వశాస్త్ర సాంప్రదాయ శాఖలను పరిచయం చేసేందుకు ఉద్దేశించిన రచన యిది. భారతీయ ఆలోచనా స్రవంతిపై సంపూర్ణ సమీక్ష కాదు" అని అన్నారు, ఎంతో వినమ్రతతో!

దేవీప్రసాద్ తాత్త్విక వివరణలు ఎంతో విశిష్టమైనవి. మచ్చుకి ఒకటీ, రెండూ: "భారతీయ తాత్త్వికాభివృద్ధి ఏకత్వాన్ని కలిగి ఉన్నప్పటికీ అందులో భిన్నత్వంతో కూడిన భావసంపద లేదని అనుకోరాదు. దాని మూలం గతంలో ఉన్నప్పటికినీ నేటి మన అవసరాలకు అది అందించేది ఏమీ లేదని అనుకోరాదు. అది అందించిన ఇతర ఫలితాలను ఈ సందర్భంలో గుర్తించుకోవాలి."

"వైరుధ్యాల ద్వారా పురోగతి" అనే వ్యాసంలో ఆయనంటారు, "దర్శనాలను ప్రతిపాదించిన ప్రతివారు తమ దర్శనంలోనే పరమసత్యమున్నదని భావించినారేకాని, ఇతర దర్శనాలను సత్యాన్వేషణా సాధనాలుగానైనా గుర్తించలేదు. ప్రత్యర్థి దర్శనాలను మతాచార్యులు ఖండించినప్పుడు వాటిని దర్శనశాస్త్ర దృష్ట్యా తప్పు సిద్ధాంతాలుగా భావించడం వలన వాటిని ఖండించినారే గాని అవి అర్ధ సత్యాలని, అవి తమ దర్శనంలోని సత్యాన్ని వీక్షించడానికి ఉపయోగపడే సాధనాలని మాత్రం కాదు. మౌలికమైన గ్రంథాల్లో ఉన్న అర్థాలను వారు ఏవిధంగా మెలిబెట్టి, సాగదీసి భాష్యాలు వ్రాసినప్పటికినీ, భారతీయ దర్శన శాస్త్రంలో ఉన్న భావ వైవిధ్యపు విరోధాలను కప్పిపుచ్చడం సాధ్యంకాదు. అంతేగాక,

భారతీయ దార్శనికాభివృద్ధిలో వైరుధ్యాలు చోదక శక్తిగా ఉన్నవని నిరాకరించడం కూడా సాధ్యంకాదు, అని అన్నారు, సహేతుకంగా! అయితే తత్త్వ జగత్తులో వైవిధ్యాలు, వైరుధ్యాలు సహజమైనవే! దర్శన సూత్రాలలోని వైవిధ్యాల నుంచి, వైరుద్వాల నుంచి వాస్తవికాంశాలను వెలికిదీసి, వాటి ఆచరణను అనుభవంతో నిర్ధారించి, సమాజానికి ఏవేవి శ్రేయోదాయకమో నిగ్గు తేల్చవలసిన ఆవశ్యకత వుంది. అయితే అది ఏదో ఒక సిద్ధాంతానికి అనుబంధంగా పనిచేయకూడదు. శుద్ధ తాత్త్విక దృక్పథంతో జరగాలి. అయితే దేవీప్రసాద్ చటోపాధ్యాయ మార్క్సిస్టు దర్శనం వైపు ఎక్కువగా మొగ్గు చూపి, వైజ్ఞానిక సత్తా కలిగిన బౌద్ధాన్ని కొంత వెనుకకు నెట్టినట్లు కనిపిస్తుంది. అది అంతగా సమర్థనీయంకాదు.

భారతీయ తత్త్వదర్శనంలో వైరుధ్యాలు సామాన్యుడిని గజిబిజికి గురి చేస్తాయి. ఏది సత్యం? ఏది అసత్యం? అనే మీమాంసను సామాన్యుడు బుర్రలో పెట్టుకోలేక గుడ్డిగా మీ మత దృక్పథానికి లొంగిపోవడం జరుగుతుంది. ఎందుకంటే తాత్త్విక సమస్యలను సరళీకరంగా, విపులీకరించడం సాధ్యం కాకపోవడమే! అయితే తన మార్గంలో జటిలత్వం లేని బుద్ధుడు చతురార్య సత్యాలను, అష్టాంగ మార్గాన్ని సరళ రీతిలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విషయాన్ని దేవీ ప్రసాద్ రేఖా మాత్రంగానే స్పృశించారు.

దేవీ ప్రసాద్‌లోని ప్రధాన లక్షణం ఒకటి గ్రంథం అంతా విస్తరించి వున్నది. అది వేదాల నిత్యతృత్వాన్ని, స్వతః ప్రమాణతను, యజ్ఞ, యాగాది క్రతువులు పరిరక్షణను, తన గ్రంథంలో అనేకచోట్ల తూర్పార బట్టారు. ఇది ఎంతో హేతుబద్ధంగా వుంటుంది.

'ఏకత్వంలో భిన్నత్వం' అనే వ్యాసంలో మాత్రం బౌద్ధంలోని శాఖోపశాఖల గురించి స్థూలంగా పరిచయం చేశారు. అయితే బౌద్ధంలోని వివిధ శాఖలను వైదిక దార్శనిక సంప్రదాయాలను ఒకటిగా చేసే ప్రయత్నం ఇక్కడ జరిగినట్లు కనిపిస్తుంది. ఈ రెండు వాదాలు క్షీణించి నశించే దిశలో ఒకటేనని సూత్రీకరించడానికి ఈ ప్రయత్నం జరిగింది. విశ్వవ్యాప్తంగా మార్క్సిస్టు దృక్పథంతో పాటు తాత్త్విక ధోరణులు సమాజంలో బలంగా నాటుకొని పోయివున్నాయని చెప్పడానికి వీలులేదు. విభిన్నదార్శనిక సంప్రదాయాలు 'మతరక్కసి'తో యుద్ధం చేస్తున్నాయి పరోక్షంగా! అయితే శ్రీదేవీ ప్రసాద్ చటోపాధ్యాయ ప్రాచీన బౌద్ధాన్ని మాత్రం చాలా వరకు అంగీకరించారనేది వాస్తవం.

'వైరుధ్యాల ద్వారా పురోగతి' అనే వాస్యంలో 'న్యాయదార్శనికులకు బౌద్ధ దార్శనికులకు స్పర్థ చాలా కాలం నుంచి ఉంటూ వచ్చినందువలన అది చాలా సునిశితంగా తయారైనది. నిజంగా చూస్తే, భావస్పర్థతో కూడిన ఈ విధమైన వివాదాలు భారతీయ తర్కశాస్త్రాభివృద్ధికి దోహదం చేయడం వలన గొప్ప తర్కగ్రంథాలు ఏర్పడ్డాయి. ఉదాహరణకు న్యాయసూత్ర భాష్యకారుడగు వాత్స్యాయనుడు వ్రాసిన 'న్యాయ భాష్యాన్ని' ఖండిస్తూ దిగ్నాగుడు, 'ప్రమాణ సముచ్చయం' అనే గ్రంథాన్ని వ్రాశాడు. దిగ్నాగుని దాడిని నిరోధిస్తూ న్యాయసిద్ధాంతాన్ని సమర్థిస్తూ 'న్యాయవార్తిక' అనే గ్రంథాన్ని ఉద్యోతకారుడు వ్రాసినాడు. దిగ్నాగుని సమర్థిస్తూ ధర్మకీర్తి రచించిన ఏడు గ్రంథాలలో 'ప్రమాణ వార్తిక' అనే గ్రంథం చాలా ముఖ్యమైనది. ఉద్యోతకారుని వాదనా సరళిని సమర్థిస్తూ వాచస్పతి మిశ్ర

'న్యాయవార్తిక తాత్పర్యటీక' అనే గ్రంథాన్ని వ్రాశాడు. దీనిపై 'తాత్పర్య పరిశుద్ధి' అనే భాష్య గ్రంథాన్ని ఉదయనాచార్యుడు వ్రాసినాడు." ఈ విశ్లేషణ దేవీప్రసాద్ చటోపాధ్యాయ చేయడం వలన, తత్త్వశాస్త్ర పరిశోధకులకు, విద్యార్థులకు భారతీయ తార్కిక సంప్రదాయం ఎంత తీవ్రంగా వుందో, ఆయా సిద్ధాంతాలను ఖండించడానికి, పండించడానికి, దార్శనికులు, తార్కికులు ఏవిధంగా ప్రయత్నించిందీ స్పష్టమౌతుంది. ఇది విలువైన పరిశోధనా సమాచారంగా కన్పిస్తుంది. ఇదంతా కూడా 'అభావాన్ని అభావం చేయడం కొరకు' అని అనడం కేవలం భారతీయ తాత్త్విక ధోరణులను చిన్నచూపు చూసి, మార్క్సిస్టు దార్శనికతను ప్రవేశపెట్టడానికే అనే స్పృహ పాఠకుడికి కలుగకపోదు. పాఠకుడికి, జిజ్ఞాసాపారునికి కావలసింది మార్క్సిస్టు దర్శనమా? లేక శుద్ధ తత్త్వదర్శనమా? అనే సమస్య ప్రధానమైంది.

దర్శనమంటే ఏమిటి? అనే వ్యాసంలో దేవీప్రసాద్ అన్న వాక్యాలు "అద్వైత సిద్ధాంతం ప్రకారం బ్రహ్మసత్యం, జగత్తుమిధ్య, జీవబ్రహ్మలకు తేడా లేదు. ఆత్మదర్శనం వలన ఐహిక బంధాలు తెగిపోతాయి. ఈ దర్శనమంటే మన ఆధునిక మేధావులందరూ ఎక్కడలేని అభిమానాన్ని చూపెడతారు" అని అనడం వలన 'దర్శనం' యొక్క అర్థాన్ని ఏవిధంగా అద్వైత వాదులు వక్రీకరించిందీ స్పష్టం చేశారు. దర్శనమంటే సమ్యక్ దర్శనమే కాని అన్యంకాదు.

'వేదం' అనే వ్యాసంలో దేవిప్రసాద్ ఎంతో హేతుబద్ధమైన భావజాలన్ని క్రుమ్మరించారు. "ఋగ్వేదంలోని విషయాలకు మాత్రమే పరిమితం చేద్దాం. పరమ జ్ఞానానికి ఋగ్వేదం నిధివంటిదని మనవారు చెబుతారు. అర్థం చేసుకొనే రీతిలో వేదాన్ని చదివినట్లయితే, ఆరోజుల్లో వున్న పశువులకాపరులు తమ కోరికలను, ఆశయాలను, వ్యక్తం చేస్తూ పాడిన పాటలవలె అవి కనిపిస్తాయి. ధాన్యం, సంపద, పశువులు, ఆయువు, ఆరోగ్యం, జయం అధిక సంతానం కావాలని వీరు ఆశించారు" అని అంటూ "తర్వాత వచ్చిన దార్శనికులు తమ సిద్ధాంతాలకు వేదమే మూలమని విసుగూ, విరామం లేకుండా చెప్పినప్పటికీ, వైదిక సంప్రదాయంలో సాధారణీకరణకు తావున్నట్లు కనిపించదు" అని దేవీప్రసాద్ సూత్రీకరించడం సమంజసంగా వుంది.

మతం-ఇంద్రజాలం-వైదిక వాఙ్మయము, బ్రాహ్మణాలు-ఉపనిషత్తులు అనే వ్యాసాల శీర్షికలను చూస్తే వాటిలోని విషయం అవగతమౌతుంది.

'ఆలోచనా స్వేచ్ఛ' అనే వ్యాసంలో భారతీయ దార్శనికులలో భావపరిణామం ఏవిధంగా రూపుదిద్దుకుందీ దేవీప్రసాద్ స్పష్టీకరించారు. ఇందులో ఆదిమ కర్మకాండ నుంచి, జ్ఞానకాండ ఉత్పన్నమవటం, జ్ఞానదృష్టి అనేది జగన్మిథ్యావాదానికి దారితీయడం, ఉపనిషత్తులకు, ప్రాచీనకాలం నాటి కర్మకాండకు ఏవిధమైన సంబంధం లేదనే ఆధునిక రచయితల భావాలను దేవీప్రసాద్ చటోపాధ్యాయ హేతుబద్ధంగా త్రోసిపుచ్చడం సమంజసంగా వుంది.

'ఉపనిషత్' అంటే దగ్గర కూర్చొని నేర్చుకొనే విద్య లేక రహస్యవిద్య అని అర్థం. సాంప్రదాయక విద్యలన్నీ లలిత కళలతోపాటు తత్త్వసూత్రాలను, కళాపరిజ్ఞానాన్ని దైవదత్తంగా, రహస్యమైనదిగా భావించడం వలన, ఉన్నత స్థాయి తాత్త్విక సూత్రాలు, లలిత కళల పరిజ్ఞానం, సామాన్యులకి,

నిమ్నజాతులకు, దళిత వర్గాలకు శతాబ్దాలుగా 'జ్ఞానమీమాంస'లో ప్రవేశించే అవకాశం కలిగించలేదు. ఈ జ్ఞాన మార్గం బుద్ధుని ప్రభావం ఉన్నకాలంలో దొరికినట్లే దొరికి, మరలా శతాబ్దాల కాలం వరకు అంధయుగంలో ఈ వర్గాలను నెట్టివేయడం జరిగింది. అయితే 19, 20 శతాబ్దాలలో జరిగిన పరిణామాల వలన, అక్కడక్కడా అనేక దేశాల్లో బౌద్ధ దర్శనంతోపాటు, కొన్ని తాత్త్విక సిద్ధాంతాలు సమాజంలోకి చొరబడినవి. ఇది ఎంతో శుభపరిణామంగా భవించవచ్చును.

'వైదిక దర్శనాలు' అనే వ్యాసంలో 'యజ్ఞ దక్షిణాభృత్యులైన' పురోహిత వర్గం మంత్రవిద్యను ఏవిధంగా పైస్థాయికి తీసుకువచ్చి తమ స్వీయదర్శనాలలోని ఆత్మ, భావవాదాలను ఏ విధంగా వ్యతిరేకించిందీ దేవీప్రసాద్ చక్కగా వివరించారు.

అదే విధంగా 'మీమాంస, వేదాంతం, ఉపనిషత్తుల్లో భావవాదం, అద్వైత వేదాంతం, భావవాదం-భౌతికవాదం, సాంఖ్యదర్శనం, యోగదర్శనం' అనే వ్యాసాలు ఎంతో విశిష్ట విశ్లేషణతో కూడివుంది, సత్యాన్వేషణా స్ఫూర్తిని కలిగిస్తాయి. వీటన్నిటినీ పరామర్శించడం ఇష్టమైన విషయమేగాని స్థూలపరిచయం, విస్తరణభీతి అనే అంశాలు జ్ఞప్తికి వస్తున్నాయి.

ఇకపోతే చివరివి 'ప్రాచీన బౌద్ధం, బౌద్ధశాఖలు, లోకాయత అనే వ్యాసాలను పరామర్శించవలసిన ఆవశ్యకతవుంది.' ఇవి కూడా దేవీప్రసాద్ తార్కిక ప్రతిభను వ్యక్తం చేస్తాయి.

సహజంగా తాత్త్విక దృక్పథం స్వయం ప్రకాశత్వం కలిగి వుండాలి, ఉంటుంది కూడా! విభిన్నదార్శనిక దృక్పథాలను సమీక్షించేటప్పుడు, చర్చించేటప్పుడు రచయిత తన భావజాలాన్ని సమర్థించే గ్రంథాలను ఆసరాగా తీసుకొని స్వీయదృక్పథాన్ని విశ్లేషించడం ఒక పద్ధతి. దీన్ని శాస్త్ర దృష్టి అంటారు. ఇక రెండవ పద్ధతి వివిధ దార్శనిక సూత్రాలను, మననం చేసుకుంటూ, చింతనతో, న్యాయబద్ధమైన తర్కంతో నూతనావిష్కరణలు చేయడం రెండోపద్ధతి. ఇది తత్త్వ చింతన క్రిందకు వస్తుంది. దేవీప్రసాద్ చటోపాధ్యాయ అవలంభించినది మొదటి పద్ధతి మాత్రమే! ఆయన యీ రచనలో సామాన్యంగా, దాస్‌గుప్త ఈ విధంగా చెప్పాడు, థాంసన్ ఈ విధంగా అన్నాడు. జె.జి.ఫ్రేజర్, యం.ఏ. వింటర్నజ్ లాంటి అనేకులైన తత్త్వశాస్త్ర రచయితలు, ఈ విధంగా, ఆ విధంగా అన్నారని వుంటుందే గాని తత్త్వవిచరణ, తాత్త్వికాచరణ నుంచి వెలువడే సత్యాంశాలు చాల వరకు సన్నగిల్లిపోతాయి. ఇదే పని దేవీప్రసాద్ విషయంలో కూడా జరిగింది. అలాగని దేవీప్రసాద్‌లో మౌలిక భావనలు లేవని కాదు. ఆయన చెప్పిన విషయాల నుంచి నేర్చుకోవలసింది చాల వుంది. అందులో సందేహంలేదు. అయితే, దేవీప్రసాద్ మౌలిక భావనలు, తర్క దృష్టితో, శాస్త్ర దృష్టితో తన పూర్వ, సమకాలీన తత్త్వశాస్త్ర రచయితలపై ఎక్కువగా ఆధారపడి ఉన్నవని మాత్రమే దీనర్థం.

బౌద్ధాన్ని సమీక్షిస్తూ దేవిప్రసాద్ ఈ విధంగా అన్నారు. బుద్ధుని కాలం నాటి సామాజిక అస్తవ్యస్త పరిస్థితుల వలన "దుఃఖనివారణ మార్గం కనిపెట్టవలసి వచ్చినదన్నారు. ఇది వాస్తవమే! అయితే బుద్ధుని కాలంకన్నా, ఇంకా అస్తవ్యస్త పరిస్థితులు, ముమ్మరంగా ముసురుకొని, ఈనాటి సమాజ జీవనం దుర్భరంగా ఉన్నదనేది తిరుగులేని వాస్తవము. బుద్ధుని మార్గం సార్వకాలీనమైంది. అయితే బుద్ధుని కాలంలో, తర్వాత, శతాబ్దాల కాలగమనంలో సామాన్యుడికి దగ్గరగా వచ్చినవి తథాగతుని బోధనలే!"

సామ్యవాద వాస్తవికత విజయవంతమై, సమాజం సుసంపన్నమైనప్పటికీ దుఃఖం అంతరించదు. భౌతిక పదార్థాలు పుష్కలంగా లభిస్తున్న దేశాల్లో దుఃఖం అంతరించిందా? అంతరించలేదు. జీవనశైలి మారాలి. అందుకు బుద్ధుడు చూపిన మార్గాన్ని గాఢంగా పరిశీలించవలసిన ఆవశ్యకత వుంది.


ఇంకా, ప్రాచీన భౌతిక వాదం 'లోకాయత'లో ఉన్నదని చార్వాకులు, ఇంకా అనేక మంది దార్శనికులు భౌతిక వాదాన్ని పోషించారని, ప్రతిష్ఠించారని లభ్యమైన స్వల్ప ఉపపత్తులతో దేవీప్రసాద్ నిరూపించడం సమంజసంగా వుంది. బుద్ధుడు భౌతిక వాదానికి, గతి తర్కానికి మానవీయ విలువలతో కూడిన నైతిక సూత్రాలను జోడించి తనబోధనలు సాగించాడని చెప్పడం సత్య దూరంకాదు.

ఇకపోతే, 'నవదీక్షిత బౌద్ధులు' అనే గ్రంథంలో ప్రముఖ రచయిత టి. రవిచందర్ ఈ విధంగా ఉల్లేఖించారు, "దేవీప్రసాద్ చటోపాధ్యాయ రచనల్లో బౌద్ధంలోని తదనంతర పరిణామాలపై పరిమితమైన అవగాహన కనిపిస్తుంది. ఈ అవగాహనకు భిన్నమైన అవగాహన తొలి మార్క్సిస్టు పరిశోధకుడు డా॥ కె.బి. కృష్ణను శరద్‌పాటిల్‌పై రచనలో అభివర్ణించారు. చటోపాధ్యాయ తన రచనల్లో బౌద్ధంలోని తాత్త్విక పరిణామాల్ని మాత్రమే తీసుకొన్నారు. సామాజికంగా బౌద్ధం ఏదశలోను ప్రగతి నిరోధకరగా మారలేదు. డా॥ కె.బి. కృష్ణ, శరద్‌పాటిల్‌లు భారతదేశంలో సామాజికంగా బౌద్ధం కలిగించిన విప్లవాత్మక ప్రభావాన్ని ప్రధాన విషయంగా పరిగణించారు. చటోపాధ్యాయ ఈ అంశాన్ని విస్మరించారు" అని.

ఏది ఏమైనా, దేవీప్రసాద్ చటోపాధ్యాయ గొప్ప తర్కపండితుడని, మేధావి అని, తన మార్క్సిస్టు దృక్పథంతో, భారతీయ తత్త్వచింతనాధారను ఆసాంతం విశ్లేషించాలని ప్రయత్నించి విజయాన్ని సాధించారని చెప్పడం పునరుక్తి అవుతుంది. అయితే దేవీప్రసాద్ చటోపాధ్యాయ 'మేధ'కే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి, తత్త్వచింతనలోని 'ద్రవీకరణ' అనే అంశానికి కొద్దిగా దూరంగా ఉండటం వలన బౌద్ధదర్శనాన్ని సమగ్రంగా విశ్లేషించలేకపోయారనేది వాస్తవం! దార్శనికులు, పరిశోధకులు 'బౌద్ధ దర్శనాన్ని' మేధతో పాటు 'హృదయం'తో చూడగలగాలి.

సంప్రదించిన గ్రంథాలు :


1. భారతీయ తత్త్వశాస్త్రం - సులభపరిచయం - దేవీప్రసాద్ చటోపాధ్యాయ
2. భారతీయ తత్త్వశాస్త్రం - గోపీచంద్
3. మానవీయబుద్ధ - అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి
4. నవదీక్షిత బౌద్ధులు - టి. రవిచంద్ (సంపాదకులు)
5. సుహృల్లేఖ - అనువాదం - వావిలాల సుబ్బారావు
6. బుద్ధ చర్య (అనువాదం) - రాహుల్‌జీ
7. బుద్ధుడు - జె. శ్రీరఘుపతిరావు
8. ప్లేటో - శ్రీవిరించి
9. సత్యాన్వేషణ - వాడ్రేవు చినవీరభద్రుడు
10. జేగంటలు - జి.వి. కృష్ణారావు



మల్లమ్మ

MISIMI / **మిసిమి** / RNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad - 500 020
Postal Regd.No.H/SD-191/2006-08



చిలుకతో మహిళ